పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 28 | మంగళవారం 28-4-2026 | పేజీలు 12 | వెల 5/-

# బీఆర్ఎస్..శవంతో సమానం

## దానికి ఎంత అలంకరణ చేసినా లేచి రాదు.. పార్టీ పెట్టిన ఉద్దేశం పూర్తయింది

ఇక ఆ పార్టీకి గతమే తప్ప.. భవిష్యత్తు లేదు
కేసీఆర్ నాకు ప్రత్యర్థే కానీ.. శత్రువు కాదు
ఆయన చావును కోరుకునేవాణ్ని కాను
కవిత ప్రశ్నలకు కేసీఆర్ జవాబు చెప్పాలి
వెధవలకు అందరూ వెధవల్లాగే కనిపిస్తారు
బీజేపీతో బీఆర్ఎస్ కలవబోదని కేసీఆర్
తాను నమ్మే దేవుడిపై ఒట్టేసి చెప్పాలి
పంపకాల పంచాయితీ వల్లే కొత్త పార్టీ
రాష్ట్రంలో కాంగ్రెస్ కూటమి,
బీజేపీ-బీఆర్ఎస్ కూటమే ఉంటాయి
ఫోన్ ట్యాపింగ్ కేసు త్వరలోనే కొలిక్కి
మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్



**హైదరాబాద్, ఏప్రిల్ 27: మీడియా టుడే**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ పార్టీ పెట్టిన ఉద్దేశం (పర్పస్) పూర్తయిందని, ఇక ఆ పార్టీకి మనుగడ లేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం శవంతో సమానమని, దానివల్ల ఏ ప్రయోజనమూ లేదని, శవానికి ఎంత అలంకరణ చేసినా లేచి రాదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌కు ఇక గతమే తప్పు.. భవిష్యత్తు లేదన్నారు. సోమవారం శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్లో మీడియాతో ముఖ్యమంత్రి చిట్‌చాట్‌గా మాట్లాడారు. ప్రతిదీ ఒక ఉద్దేశం కోసమే ఏర్పాటవుతుందని, ఆ ఉద్దేశం నెరవేరిన తర్వాత అది గతం అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్దేశంతో ఏర్పాటైన శ్రీకృష్ణ కమిటీ, మంత్రుల కమిటీ తదితరాలు ఆ ఉద్దేశం నెరవేరిన తర్వాత గతమైపోయాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కోరుకున్న ప్రజలు.. ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ నాయకులు ఎంత అహంభావం ప్రదర్శించినా, బాధ్యతా రహితంగా వ్యవహరించినా చూసీ చూడనట్లుగా వదిలేశారని తెలిపారు. అలాగే ఆ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లలో కుటుంబ పాలనను, అహంకారాన్ని కూడా భరించారని పేర్కొన్నారు. కానీ, అది భరించలేని స్థాయికి చేరుకోవడంతో 2023 ఎన్నికల్లో ఓడించారని, లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వలేదని చెప్పారు. కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ఇక కాలం చెల్లిపోయిందని, ఆ కుటుంబంతో తెలంగాణ ప్రజలకు సంబంధాలు పూర్తిగా తెగిపోయాయని అన్నారు. కోల్పోయిన అధికారాన్ని తిరిగి పొందేందుకు తెచ్చిపెట్టుకున్న వినయం, నటన, ముసుగులతో తెలంగాణ ప్రజల్ని కేసీఆర్ కుటుంబం మరోమారు మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.



**పంపకాల పంచాయితీతోనే కొత్త పార్టీ..**
కేసీఆర్ కుటుంబంలో పంపకాల పంచాయితీ వల్లే కొత్త పార్టీ పుట్టుకొచ్చిందని, కానీ.. కుటుంబమంతా ఒక్కటేనని సీఎం రేవంత్ అన్నారు. కేసీఆర్ తనకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని, శత్రువు కాదని స్పష్టం చేశారు. ఆయన చావును కోరుకునే వ్యక్తిని కాదన్నారు. కేసీఆర్ సీఎంగా ఉండగానే కేటీఆర్‌ను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేయాలంటూ తలసాని శ్రీనివ్ష?సయాదవ్ సహా అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు తెలంగాణ భవన్ కేంద్రంగా ప్రకటనలు చేయలేదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్న ప్రజాప్రతినిధి అని, ఆయన వారసత్వం కోసం ఎదురుచూసేవారే ఆయన చావును కోరుకుంటారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ వారసత్వ రాజకీయాలకు, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధమూ లేదన్నారు. ప్రస్తుతం వారిలో వారు పోటీ పడుతున్నారని, ఎవరు ఎలిమినేట్ అయి.. ఎవరు బయటపడతారో చూడాలని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కవిత కొత్త పార్టీపై స్పందిస్తూ.. అది వారి ఇంట్లో పంచాయితీ అని, తనకు ఆసక్తి లేదని అన్నారు.

**బీజేపీది శిఖండి రాజకీయం..**
నియోజకవర్గ పునర్విభజన విషయంలో బీజేపీ శిఖండి రాజకీయం మానుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గ పునర్విభజన, లోక్‌సభ సీట్ల పెంపు, జమిలి ఎన్నికలు.. ఒకదానికొకటి సంబంధం లేని అంశాలన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చట్టంలో 2026 జనగణన నిబంధనను తొలగిస్తే సులభంగా అమలు చేయవచ్చునని తెలిపారు. ఆరు నెలల్లో ప్రక్రియ పూర్తయి ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలు చేయవచ్చునన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలనే మరో 25 ఏళ్లు యథాతథంగా ఉంచి 2008 మోడల్‌లో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో పునర్విభజన చేస్తే ఎవరికీ ఏ అభ్యంతరమూ ఉండబోదని అన్నారు. లోక్‌సభ సీట్ల సంఖ్య పెంపుపై ముందే నిర్ణయం తీసుకుని.. మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో చర్చ పెడితే ఎలా మద్దతిస్తారని ప్రశ్నించారు. సీట్ల సంఖ్య ఎలా పెంచాలన్నదానిపై విస్తృత చర్చ జరగాలన్నది తమ విధానమని చెప్పారు. జమిలి ఎన్నికలపై బీజేపీ నాయకులు తలుపులు మూసుకుని మాట్లాడుతున్నారని విమర్శించారు. దేశంలో జనాభా ప్రాతిపదికన లోక్‌సభ సీట్లను పెంచలేరని సీఎం రేవంత్ అన్నారు. చిన్న రాష్ట్రాలు, పెద్ద రాష్ట్రాలకు వేర్వేరుగా ప్రాతిపదికలు ఉన్నాయని పేర్కొన్నారు.

# ఉంటే ఉండండి.. పోతే పొండి!

అటో కాలు.. ఇటో కాలు వేస్తానంటే కుదరదు
సోషల్ మీడియా డ్రామాలు ఇక్కడ పనిచేయవు
అలా ఉండకపోతే సిట్టింగులకూ సీట్లివ్వను
పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా
రాష్ట్ర కార్యవర్గ ముఖ్యులతో సమావేశం
కొందరు ఎమ్మెల్యేల తీరుపై తీవ్ర అసంతృప్తి
మనవాళ్లుంటే రణరంగం సృష్టించేవారు: కేసీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 27 మీడియా టుడే**
పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు పార్టీ లైనుకు కట్టుబడి ఉండాల్సిందేనని, ఇతర పార్టీలవైపు చూస్తూ.. ఆటో కాలు ఇటో కాలు అన్న చంద ంగా వ్యవహరించవద్దని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. 'పార్టీలో ఉండదలుచుకుంటే ఉండండి.. లేదంటే, మీకు నచ్చిన పార్టీలోకి వెళ్లండి. అంతేకానీ, ఆటో కాలు ఇటో కాలు వేస్తా మంటే కుదరదు. సోషల్ మీడియాలో మీరు వేసే డ్రామాలు ఇక్కడ పని చేయవు. పార్టీ కోసం, ప్రజల కోసం పని చేయండి. ఇష్టం వచ్చినట్లు చేస్తామంటే ఇకపై మీ ఆటలు సాగవు' అని ఘాటుగా హెచ్చరించారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో పార్టీ రాష్ట్ర కార్యవర్గ ముఖ్యులతో కేసీఆర్ సమావేశమ య్యారు. తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ పటిష్ఠతకు చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఫిరా యింపులపై, కొందరు పార్టీ ఎమ్మెల్యేల తీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పార్టీ క్రమశి క్షణకు కట్టుబడి ఉంటే ఉండండి.. లేకపోతే వెళ్లిపొండి.. కప్పదాటు వ్యవహారాల్ని సహిం చేది లేదంటూ హెచ్చరికలు జారీ చేశా రు. 'పార్టీ లైన్‌లో పని చేయకపోతే సిట్టింగ్‌లకు కూడా సీట్లు ఇచ్చేది లేదు. మీ నియోజకవర్గాల పరిధిలో మరొకరికి టికెట్ ఇస్తా జాగ్రత్త!' అని చెప్పినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. ఇతర పార్టీల అధినేతల్ని కలుసుకొని సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న కొందరు బీఆర్ఎస్ నేతలను దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ ఈ హెచ్చరికలు జారీ చేసినట్లు ఆ వర్గాలు తెలిపాయి.

# బీజేపీ సీఎం ప్రమాణస్వీకారాన్ని కలిసి సెలబ్రేట్ చేసుకుందాం..

## బెంగాల్ ప్రజలకు మోదీ లేఖ



**న్యూఢిల్లీ: మీడియా టుడే**
పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత ప్రచారానికి సోమవారం సాయంత్రం తెరపడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో తాను జరిపిన విస్తృత పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మిక ఎదుగుదల పరంగా తనకెంతో ఉపకరించిందని ఆ లేఖలో పేర్కొ న్నారు. బీజేపీ రాష్ట్రాభివృద్ధి రోడ్ మ్యాప్‌ను రాష్ట్ర ప్రజల ముందు ఉంచానని, అయిన ప్పటికీ ఈ లేఖ ద్వారా తన మనో భావాలని రాష్ట్ర ప్రజలందరితోనూ పంచుకో వాలని అనుకుంటున్నానని చెప్పారు. బెంగాల్ సోదర, సోదరీమణుల్లారా అంటూ ప్రధాని తన లేఖను ప్రారంభించారు. ఎన్నికల ప్రచా రంలో అసా ధారణ శక్తిని తాను అనుభూతి పొందానని, తీవ్రమైన వేడి, వరుస ర్యాలీల్లో పాల్గొన్నప్పటికీ తనకెలాంటి అలసట రాలేదని చెప్పారు. 'ఈ ర్యాలీలు, రోడ్‌షోలు నాకొక యాత్రలాంటి అనుభూతినిచ్చింది. మా కాళి భక్తులతో కలిసి నేను ఎప్పుడు వెళ్లినా ఆ తల్లి నాలో రెట్టించిన శక్తిని నింపుతున్నట్టు అనిపిస్తుంది. 2024 జనవరిలో అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్ఠాపన జరిగిన 11 రోజులు ఉపవాసం చేశాను. అప్పటిలాగా బెంగాల్ ప్రచారంలో కూడా అలా ంటి ఆధ్యాత్మిక అనుభూతే నాకు కలిగింది' అని మోదీ వెల్లడించారు. బెంగాల్‌లో పాల్గొన్న ర్యాలీలు,రోడ్‌షోలలో ప్రజల నుంచి హృద యాన్ని కదలించే ఎన్నో మెసేజ్‌లు, ఫోటోలు తనకు అందాయని, వాటిని ఎప్పటికీ మరచి పోలేనని మోదీ తెలిపా రు. ఎంత అర్ధరాత్ర యినా వీలు చూసుకుని వాటిని చదవ డంతో పాటు స్పందిస్తుంటానని చెప్పారు. యువకు లు, మహిళలు, ఆడకూతుళ్లు, పెద్దలు సహా అన్ని వయస్సుల వారు చూపిస్తున్న ఆదరణ మరువలేనని, వారే తనకు అత్యంత విలువైన సంపద అని అభివర్ణించారు. బెంగాల్ సత్వర అభివృద్ధిని ప్రజలు కోరుకుం టున్న విషయం తాను గ్రహించానని, యువత ప్రగతిపథం వైపు దూసుకువెళ్లే అవకాశాల కోసం, ఆడకూతుళ్లు ఆకాశమే హద్దుగా అవకా శాలు అందిపుచ్చు కోవడం, భద్రత కోసం ఎదురు చూస్తున్నారని, రాష్ట్ర ప్రజలంతా మా ర్పు కావా లనే ఏకైక సంకల్పంతో ఉన్నారని చెప్పారు.

# విశాఖకు డేటా పవర్!

డేటా సెంటర్ల హబ్‌గా సాగర నగరం
నేడు గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన
రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు
శంకుస్థాపనకు సీఎం చంద్రబాబు,
కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, మంత్రి లోకేశ్
డేటా సెంటర్ల ఏర్పాటుకు మరిన్ని దిగ్గజ సంస్థలు
టీసీఎస్, సిఫీకి కూడా భూములు
టెక్ కంపెనీల రాకతో ఐటీ ఎకో సిస్టం
పెట్టుబడులకు వెంచర్ క్యాపిటలిస్ట్‌ల ఆసక్తి



**అమరావతి, మీడియా టుడే**
విశాఖ నగర కీర్తి కిరీటంలో మరో మణి వచ్చి చేరేందుకు సర్వం సిద్ధమైంది. దేశమే కాదు... ప్రపంచమే ఇటువైపు తిరిగి చూసే రోజు రానే వచ్చింది. ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ రూ. 1.35 లక్షల కోట్లతో వేయి మెగావాట్ల సామర్థ్యంతో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్ ఏర్పాటుకు మంగళవారం శంకుస్థాపన జరగనుంది. విశాఖ సమీపంలోని ఆనందపురం మండలం తర్లువాడలోని 266 ఎకరాల్లో ఈ డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్‌తో పాటు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, గూగుల్ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ డేటా సెంటర్ నిర్మాణంలో అదానీ కనెక్ట్స్, ఎయిర్‌టెల్ నెక్స్‌ట్రా భాగస్వాములుగా ఉన్నాయి. గూగుల్ ఇప్పటివరకు అమెరికా బయట రూ.లక్ష కోట్లకు మించి పెట్టుబడి పెట్టలేదు. భారతదేశంలో ఆ స్థాయి విదేశీ పెట్టుబడి ఏ రాష్ట్రానికీ రాలేదు. ఇక విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు అదానీ గ్రూపు గతంలోనే ఒప్పందం చేసింది. మధురవాడ హిల్ నంబరు 4లో కేటాయించిన 170 ఎకరాల్లో రూ. 14,634 కోట్ల పెట్టుబడితో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని అప్పట్లో ప్రకటించింది. మొదట 200 మెగావాట్లు, ఆ తరువాత మరో 100 మెగావాట్లతో డేటా సెంటర్లు నిర్మిస్తామని పేర్కొంది. ఇక దేశంలో 14కు పైగా డేటా సెంటర్లను నిర్వహిస్తున్న సిఫీ ఇన్ఫినిటీ స్పేసెస్ లిమిటెడ్ విశాఖలో 550 మెగావాట్ల సామర్థ్యంలో డేటా సెంటర్ నిర్మాణానికి ఒప్పందం చేసింది. గతేడాది డిసెంబరులో మంత్రి లోకేశ్ దీనికి శంకుస్థాపన చేశారు. ఆ సంస్థకు రెండు ప్రాంతాల్లో 28.6 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది.

ఇక్కడ రూ. 15,266 కోట్లు పెట్టుబడికి, అక్టోబరు 2027 నాటికి డేటా సెంటర్ ఆపరేషన్‌లోకి తీసుకు రావడానికి సిఫీ అంగీకరించింది. మరో ప్రసిద్ధ ఐటీ సంస్థ ఆర్ఎంజెడ్ రూ. 83 వేల కోట్ల పెట్టుబడితో విశాఖలో ఒక గిగావాట్ సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని దావోస్‌లోనే ఒప్పందం చేసింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కూడా డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని ముందుకువస్తే రాష్ట్ర ప్రభుత్వం రుషికొండ ఐటీ పార్క్ హిల్ నంబరు 3పై 21.16 ఎకరాలు కేటాయించింది. అందులో రూ. 1,370 కోట్ల పెట్టుబడితో పనులు చేపతామని టీసీఎస్ ప్రకటించింది. ఇలా ఒక దాని వెంట మరొకటి విశాఖలో డేటా సెంటర్ల ఏర్పాటుకు బడా కంపెనీలు ముందుకు వస్తున్నాయి. వీటికి అవసరమైన సబ్‌సీ కేబుల్ ల్యాండింగ్ సెంటర్లు కూడా పెట్టడానికి పెద్ద పెద్ద సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. గూగుల్ సంస్థ 'బ్లూరామన్' పేరుతో సబ్‌సీ కేబుళ్లను విశాఖపట్నం తీసుకువస్తోంది. వీటిని డేటా సెంటర్‌తో అనుసంధానం చేయడానికి సిఫీ టెక్నాలజీస్‌తో ఒప్పందం చేసుకుంది. భారత్‌లో ముంబై, విశాఖ నగరాలను ల్యాండింగ్ సెంటర్లుగా ఎంపిక చేసుకున్న మెటా సంస్థ కూడా సబ్‌మెరైన్ కేబుళ్లను విశాఖపట్నం తీసుకువచ్చి డేటా సెంటర్లకు అనుసంధానం చేసే బాధ్యతను సిఫీకే అప్పగించింది.

# ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం ప్రమాణ స్వీకారం

- హాజరైన సీఎం రేవంత్, మంత్రులు - మా కెప్టెన్ రేవంత్‌రెడ్డి: అజారుద్దీన్ - ప్రజల గళాన్ని వినిపిస్తా: కోదండరాం



**హైదరాబాద్, ఏప్రిల్ 27 మీడియా టుడే**
గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమితులైన కోదండరాం, అజారుద్దీన్‌తో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా హాజరై నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డితోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మీడియాతో మాట్లాడుతూ వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని, చాలా రోజుల తర్వాత ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశానని, ప్రజల గళాన్ని వినిపించేందుకు ఈ పదవిని ఒక వేదికగా ఉపయోగించుకుంటానని తెలిపారు. తనకు మంత్రి పదవిపై ఎలాంటి ఆశ లేదని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సంక్షేమం, నిరుద్యోగ సమస్య, కార్మికుల హక్కులు, ఆదివాసీల హక్కుల కోసం పని చేస్తానని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు సాగుతానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ తమ కెప్టెన్ రేవంత్‌రెడ్డి అని, తనపై నమ్మకం ఉంచిన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఖర్గేకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు క్రికెట్ అభిమానులే ఎక్కువని, ఇకపై ప్రజల కోసం కష్టపడి పనిచేసి రాజకీయ అభిమానులనూ సంపాదించుకుంటానన్నారు. మైనారిటీల అభ్యున్నతికి సీఎం రేవంత్ ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. రాజకీయాల్లో క్లీన్ బోల్డ్ అనేదే ఉండదని, చూసి ఆడుకుంటూ ముందుకెళ్లాలని వ్యాఖ్యానించారు.

## భారత్ న్యూజిలాండ్

# మధ్య స్వేచ్ఛా వాణిజ్యం..



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: మీడియా టుడే**
భారత్–న్యూజిలాండ్ దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎ?ఫటీఏ) కుదిరింది. దాదాపు పదేళ్లపాటు ఈ విషయంపై ఇరు దేశాలు చర్చించాయి. అనంతరం.. భారత వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్, న్యూజిలాండ్ వాణిజ్య మంత్రి టాడ్ మెక్ క్లేల సమక్షంలో సోమవారం ఇరు దేశాల అధికారులు ఎఫ్‌టీఏపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంపై స్పందించిన న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్.. "ఒక తరంలో ఒకసారి మాత్రమే కుదిరే ఒప్పందం." అని అభివర్ణించారు. కేంద్ర వాణిజ్య మంత్రి గోయెల్ మాట్లాడుతూ.. భారత్‌లో న్యూజి లాండ్ వ్యాపారాలకు అపార అవకాశం కల్పించడంతోపాటు నిబంధనలను సరళీకృ తం చేసేందుకు ఈ ఒప్పందం దోహద పడుతుందన్నారు. వ్యవసాయం, ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్, డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటం కంప్యూటింగ్, క్లీన్ ఎనర్జీ సహా మొత్తం 20 అంశాల్లో ఈ ఒప్పందం ప్రధాన భూమిక పోషించనుంది.

# పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడలో అభినందనీయం

## మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు



**కోదాడ, ఏప్రిల్ 27 (మీడియా టుడే)-:**
పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయం అని కోదాడ మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం పట్టణంలోని పశువుల సంత బజారులో నూతనంగా నిర్మించిన ధరణి హాస్పిటల్ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నగరాలకు ధీటుగా కోదాడలో ఆధునిక వైద్య సదుపాయాలు ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. ఆసుపత్రి పూర్తిగా వ్యాపార ధోరణిలో కాకుండా సేవాభావంతో పనిచేస్తూ పేదలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలు అందించాలని సూచించారు. నాణ్యమైన చికిత్సతో ధరణి హాస్పిటల్ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కారింగుల ఉమా అంజన్ గౌడ్, నిర్వాహకులు డాక్టర్ కరుణ శ్రీ, గుజ్జుల సాత్విక్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు, ఏటుకూరి రామారావు, బద్దం కృష్ణారెడ్డి, పార్థు, ప్రసాద్, కొత్తమాసు జనార్ధన్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బొల్లి రాంబాబు, సురేష్, డాక్టర్ శ్రీనివాస్, గొండ్రియాల పీఏసీఎస్ మాజీ చైర్మన్ నర్సిరెడ్డి, రాము ట్రాన్స్పోర్ట్, చల్లా సైదయ్య, రావేళ్ళ కృష్ణ, శాంతినగర్ మాజీ ఎంపీటీసీ అఫ్జల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన కొరత లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

## మాజీ ఎంపీ నామ



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన కొరత కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రుల్లో జనరేటర్లకు, అంబులెన్సులకు సకాలంలో ఇంధనం అందక సేవలకు ఇబ్బందులు ఏర్పడటం తో పాటు, ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సేవలకు కూడా ఇంధనం అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, హార్వెస్టర్లు, ట్రాక్టర్లు నిలిచిపోవడంతో పంట కోత పనులకు అంతరాయం కలుగుతున్నాయని చెప్పారు. లారీలకు కూడా డీజిల్ లేకపోవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలింపులు నిలిచిపోయాయని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. మార్కెట్ యార్డుల్లో ధాన్యం పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోజువారీ పనులకు వెళ్లే కార్మికులు, ఉద్యోగులు కూడా రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఆటోలు, బస్సులు పరిమితంగా నడవడం వల్ల ప్రజల జీవన విధానం దెబ్బతింటోందన్నారు. చిన్న వ్యాపారులు, సరుకు రవాణాదారులు కూడా ఈ పరిస్థితులతో నష్టపోతున్నారని వివరించారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అత్యవసర సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతులు, కార్మికులు, సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పరిస్థితిని సమీక్షించి త్వరితగతిన పరిష్కారం చూపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలును డిమాండ్ చేశారు.

# వేసవి శిక్షణను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్.

## గ్రామీణ క్రీడాకారులను గుర్తించేందుకు శిక్షణ లు దోహదపడతాయి: సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



**నడిగూడెం ,ఏప్రిల్ 27 ( మీడియా టుడే):**
వేసవికాలంలో క్రీడలలో ఇచ్చే శిక్షణను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ క్రీడాకారులను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన క్రీడల సమాఖ్య సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత కబడ్డీ క్రీడ శిక్షణ ను సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతి యువకులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా క్రీడలపై దృష్టి పెట్టి క్రీడల్లో నైపుణ్యతను చాటాలని తెలిపారు. క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని కోరారు. సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి పాఠశాలకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకాలం గుర్తించేందుకు తగిన ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా శిక్షణ నిర్వాకులు పి డి నాగేశ్వరరావును పలువురు వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలగూరి నాగరాజు,నడిగూడెం మండల కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ చనగాని కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నడిగూడెం మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, వార్డు సభ్యులు నాగవరం సరస్వతి రాము, నాయకులు కాసాని శివకృష్ణ, నడిగూడెం ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు షేక్ మీరాజుద్దీన్,షేక్ ఇంతియాజ్ వ్యాయామ ఉపాధ్యాయులు చింతల రమేష్ రిటైర్డ్ ఉపాధ్యాయులు యలక వెంకటరెడ్డి, క్రీడాకారులు తుంగం మల్లికార్జున్,పల్లపు గోపాల్, సమద్,పి.అంజన్ గౌడ్,యూత్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా
# జెండా ఎగురవేసిన నడిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి



**నడిగూడెం, ఏప్రిల్ 27 (మీడియా టుడే):**
నడిగూడెం మండల కేంద్రంలో ఘనంగా సంబురాలు నిర్వహించిన దీ=హా మండల పార్టీ నాయకులు కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు నడిగూడెం మండల పార్టీలి ఆధ్వర్యంలో దీ=హా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . నడిగూడెం మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి జెండా ఎగురవేసి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబిస్తూ, సమానత్వం, అభివృద్ధి, సంక్షేమం అనే లక్ష్యాలతో ప్రారంభమైన భారత రాష్ట్ర సమితి నేడు తన ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోందని ఈ సందర్భంగా దీ=హా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో, అభివృద్ధి పథంలో దీ=హా పార్టీ కీలక పాత్ర పోషించిందని ప్రజల సంక్షేమమే పరమావధిగా భావించి, రైతు బంధు, రైతు బీమా, కాళేశ్వరం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడంలో పార్టీ అంకితభావంతో పని చేసిందని తెలంగాణ ప్రజలకు ముమ్మాటికీ దీ=హా పార్టీయే శ్రీరామ రక్ష అని ప్రజలంతా కెసిఆర్ పాలన కావాలని, రావాలని బలంగా కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్. మాజీ సర్పంచ్ దున్న సుధాకర్. మండల ఉద్యమ నాయకులు దున్న ప్రవీణ్. వీణరఫీ మండల మైనార్టీ నాయకులు. ఎస్కే జలీల్. ఎస్ కే జానీ. ూ౨ మౌలానా బుడే సాహెబ్. గ్రామ ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్. బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా సభ్యులు గునుగుంట్ల మహాలక్ష్మి. వార్డు మెంబర్లు. దున్న మనిషా ప్రదీప్. పాలేబోయిన నాగరాజు. మండల బీసీ సెల్ అధ్యక్షులు ఎలాగొండ నాగేశ్వరరావు. నీలకంఠ వెంకన్న మండల ఉపాధ్యక్షులు దున్న రవి. గోలి వెంకన్న.మండల యూత్ నాయకులు మేకల వీరబాబు. గునుగుంట్ల నరేష్. చిత్తలూరి రవి.కన్నెబోయిన మురళీకృష్ణ. బడుగుల వెంకటేష్.గనగుంట్ల పోతురాజు. తంగేళ్ల మహేష్. అమరబోయిన సైదారావు .దీ=హా మండల పార్టీ నాయకులు. శ్రీరాముల శేషు.పల్లపు చిన్నులు. కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దివాకర టిఎస్

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : జిల్లా కలెక్టర్ గా దివాకర టి.ఎస్. సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దివాకర టి.ఎస్. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ పద్మశ్రీ, ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.



# కోదాడలో శ్యామ్ ఎలక్ట్రానిక్స్ రియల్ ఎస్టేట్ ప్రారంభం



**కోదాడ, ఏప్రిల్ 27 (మీడియా టుడే)-:**
వ్యాపారపరంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం కోదాడ అని, నాణ్యమైన సేవలతో వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం పట్టణంలో శ్యామ్ ఎలక్ట్రానిక్స్ అండ్ రియల్ ఎస్టేట్ సంస్థను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఎదగాలని సూచించారు. తాము ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. నాణ్యమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందుతూ శ్యామ్ ఎలక్ట్రానిక్స్ అండ్ రియల్ ఎస్టేట్ కోదాడలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ తమ దుకాణంలో కొన్ని వస్తువులపై ఆకర్షణీయమైన తగ్గింపులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, భాస్కర్, నిర్వాహకులు శ్యామ్, హరినాథ్, సుబ్బారావు, ఇమ్మానియేల్, ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో కండ్లపల్లి గ్రామ ప్రజలకు జాగ్రత్త సూచనలు

## -మాజీ ఎంపీటీసీ సోమనుగుర్తి శ్రీనివాస్



**మీడియా టుడే న్యూస్**
**వికారాబాద్ ఏప్రిల్ 27:-**
కండ్లపల్లి గ్రామ ప్రజలందరికీ మాజీ ఎంపీటీసీ సోమనుగుర్తి శ్రీనివాస్ వేసవికాలం సందర్భంగా ముఖ్యమైన సూచనలు చేశారు. ప్రస్తుతానికి ఎండలు తీవ్రంగా ఉండడంతో ముఖ్యంగా చిన్నపిల్లలు మరియు వృద్ధులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. మధ్యాహ్న సమయంలో (ఉ.11 నుంచి మ.3 గంటల వరకు) అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఉండాలని, ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు వంటి ద్రవాలు తీసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లేటప్పుడు తలపై కప్పు, టోపీ లేదా గుడ్డ వాడాలని తెలిపారు. వృద్ధులు మరియు చిన్నపిల్లలు ఎండలో ఎక్కువసేపు ఉండకుండా చూసుకోవాలని, తలనొప్పి, అలసట, చెమటలు ఎక్కువగా రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెప్పారు. ప్రజలందరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, వేసవి ప్రభావం నుంచి రక్షణ పొందాలని సోమనుగుర్తి శ్రీనివాస్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణికి 61 ఫిర్యాదులు

## అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి ఏప్రిల్ 27**
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో పాటు నర్సింగారావు, డీఆర్డీఓ శ్రీనివాసరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్27(మీడియా టుడే):**
భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని కొత్తగూడెం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో రామవరం సెంటర్, కొత్తగూడెం బస్టాండ్ సెంటర్,సంఘం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కార్పొరేటర్ సాగర్, మాజీ వార్డ్ కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు, బండారి రుక్మంగాధర్ రావు, అంబుల వేణుగోపాల్, హుస్సేన్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్ పాల్గొన్నారు. అలాగే టిబీజీకేఎస్ నాయకులు మహేందర్, నమిల్ల వెంకటేశ్వర్లు, సూరజ్, సూర్యనారాయణ, రాజేష్, జైపాల్, సూరిబాబు, ఖాజా, ముద్దంగుల మహేష్, పూర్ణచంద్రరావు, మనోజ్, షమ్మీ, నగేష్, షరీఫ్, సుందర్ పాషి, బషీర్ బాబుజాన్, అక్బర్, రాజేందర్, చంద్రయ్య, అశోక్, బుద్ది మధు, దుబ్బ మధు, కన్ని శివకుమార్, జగడం కిరణ్, యశ్వంత్, సిద్దు, షోయబ్ అమన్, రాజు, లచ్చిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- ఆధునిక వ్యవసాయంపై అవగాహన

**కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడి, భూసార పరీక్షలపై సూచనలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్27(మీడియా టుడే):** రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. ప్రొఫసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు తిరుమలకుంట గ్రామంలో నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డా. కె. నాగాంజలి, డా. ఐ. కృష్ణతేజల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం, సిఫారసు చేసిన ఎరువుల వినియోగం, పంట మార్పిడి, సాగునీటి ఆదా వంటి అంశాలపై దృష్టి పెట్టాలని రైతులను కోరారు.అసోసియేట్ డీన్ డా. జై హేమంత్ కుమార్ మాట్లాడుతూ వానాకాల పంటల కోసం రైతులు ముందస్తు సన్నాహాలు చేసుకోవాలని సూచించారు. డా. నాగాంజలి సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించగా, డా. కృష్ణతేజ మార్కెట్‌కు అనుగుణంగా పంటలు సాగు చేస్తే అధిక లాభాలు సాధ్యమని తెలిపారు. డా. రాంప్రసాద్ భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ పి. రవికుమార్, ఆత్మ చైర్మన్ ఎస్. వీరభద్రరావు, ఎంపీడీవో అప్పారావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.సుమారు 240 మంది రైతులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏఐఎఫ్టీపి రాష్ట్ర ఇంచార్జీ గా రామరాజు విఠల్

**మెదక్ (మీడియా టుడే) గోవర్ధన్ రెడ్డి ఏప్రిల్ 27**




అఖిల భారత పన్ను ప్రాక్టీషనర్ల సమాఖ్య(ఏఐఎఫ్టీపి)రాష్ట్ర ఇంచార్జీ గా ప్రముఖ న్యాయవాది రామరాజు విఠల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మెదక్ పట్టణంలోని బ్రాహ్మణ వీధి కి చెందిన రామరాజు విఠల్ ను శనివారం బెంగుళూరు గ్రీన్ పార్క్ ఆర్గానిక్ హోటల్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దక్షిణ భారత విభాగానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీగా ఉన్న చైర్మన్ డి. ఎం. భట్టాడ్ సభ్యుల ఏకగ్రీవంతో నియమించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎఫ్టీపి జాతీయ అధ్యక్షుడు సి.ఏ. ఎస్. వెంకట రమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విఠల్ కు సభ్యులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్రహ్మణ్య కుద్లు, కోశాధికారి విజయన్, తెలంగాణ సంయుక్త కార్యదర్శి నగేష్ రంగి తదితరులతో పాటు పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు

# సవాళ్లను ఎదుర్కొంటేనే సరికొత్త జీవితం

**జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 27**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతి మనిషి జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అందులోనూ బాల్య దశలో ఎదురైన సవాళ్లను ఎదుర్కొని సరికొత్త జీవితాన్ని ఆవిష్కరించుకున్న యువత మార్గదర్శకులుగా నిలుస్తారని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా నిర్వహిస్తున్న ఆఫ్టర్ కేర్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంను సోమవారం ఐడిఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించారు. అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావులతో కలిసి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ బాల్యవివాహాలను, బాల కార్మిక వ్యవస్థను ఎదుర్కొని విద్యార్థులు సాగించిన ఈ అద్భుత ప్రయాణం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయోజకులుగా చేయడానికి బాగా చదివిస్తుంటారని, వారిలో కొంతమంది వ్యసనాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులు ఉన్న ప్రస్తుత సమాజంలో చిన్నతనంలోనే ఎంతో క్షోభను అనుభవించిన ఈ పిల్లలు చదువులో రాణించి తమ భావి జీవితాన్ని గొప్పగా మలుచుకోవడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాల వైపు పరుగులు తీస్తున్న ఈ విద్యార్థుల ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. కొంతమంది నర్సులు, పోలీసు, తదితర ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్లడం గర్వకారణమన్నారు. 40 ఏళ్ల కిందటితో పోలిస్తే ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఇటీవలే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగిందని, భవిష్యత్తులో తప్పకుండా అది సాకారం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు కూడా తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తూనే సామాజిక బాధ్యతగా తమ చుట్టుపక్కల నిరాదరణకు గురైన పిల్లలను చేరదీసి వారు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు తమ వంతుగా సహకరించాలని కోరారు అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, బాల్య వివాహాల ప్రతిపాదన నుంచి విముక్తులై ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకొని ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు ముందుకెళ్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. చదువుతోనే జీవితంలో ఏదైనా సాధించవచ్చని, ముఖ్యంగా అమ్మాయిల స్వతంత్ర జీవనానికి, సాధికారత సాధించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మిషన్ వాత్సల్య పథకంలో విద్యనభ్యసించిన యువతకు ఆఫ్టర్ కేర్ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు సర్టిఫికెట్స్ ను అందజేశారు. అంతకుముందు పలువురు విద్యార్థులు సామాజిక రుగ్మతల కారణంగా తాము ఎదుర్కొన్న అనుభవాలను, తమ భవిష్యత్తు లక్ష్యాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, డిడబ్ల్యుఓ సునంద, జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవుల హక్కుల సాధనకై మే నెలలో శాంతియుత మహా ర్యాలీ

**జయప్రదం చేయండి - మోతి ఖమ్మం జిల్లా పాస్టర్ ఫెలోషిప్ ఐక్యవేదిక అధ్యక్షులు**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**

ఖమ్మం: మే నెలలో జరిగే శాంతియుత మహా ర్యాలీ జయప్రదం చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షించాలని ఖమ్మం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఐక్యవేదిక అధ్యక్షులు తిమోతి డిమాండ్ చేశారు. ఈరోజు సోమవారం ఐక్యవేదిక అధ్యక్షతన స్థానిక ఖమ్మం నగరంలో ముస్తాఫా నగర్ ఏరియాలో గల ఐక్యవేదిక ఆఫీసు నందు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రౌండ్ టేబుల్ సమావేశంలో మెయిన్ లైన్ చర్చెస్ ఇండిపెండెంట్ చర్చ్ సి.జె.ఏ.సి, ఎన్ .సి.సి, టి.సి.సి, ఏ.ఐ.సి.సి మహాసేన ఖమ్మం ఐక్యవేదిక తెలంగాణ ఐక్యవేదిక ఖమ్మం జిల్లా నాయకులు ఖమ్మం జిల్లా నియోజకవర్గ నాయకులు ఖమ్మం జిల్లా మండల పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు ఖమ్మం టౌన్ పాస్టర్ ఫెలోషిప్ నాయకులు ఖమ్మం జిల్లా క్రైస్తవ నాయకులు యూత్ లీడర్స్ మాట్లాడుతూ. 1950 రెసిడెన్షియల్ ఆర్డర్ ను వెంటనే రద్దు చేయాలని వివక్షకు గురవుతున్న ఆర్థికంగా వెనకబడిన క్రైస్తవులకు వెంటనే ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణ కోసం మంద కృష్ణ మాదిగతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన సభ నిర్వహించుటకు సర్వసభ్య సమావేశంలో చర్చ జరిగిందని తెలిపారు. దళిత క్రైస్తవుల హక్కుల విషయమై ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి క్రైస్తవులు క్రైస్తవేతరులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అందరూ ఐక్యతతో మే నెలలో జరిగే శాంతియుత మహా ర్యాలీని ఖమ్మం నగరంలో నిర్వహించుటకు రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో కలిసి దళిత క్రైస్తవులందరూ మహా శాంతియుత ర్యాలీ మే నెలలో నిర్వహించడానికి త్వరలో తేదీని తెలిజేస్తామని తెలిపారు. మే నెలలోనే మందకృష్ణ మాదిగ తోనే భారీ సభ నిర్వహించడానికి తేదీలను ప్రకటిస్తామన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఖమ్మం జిల్లా పాస్టర్ ఫెలోషిప్ ఐక్యవేదిక అధ్యక్షులు వేముల సత్యం, జిల్లా నాయకులు మాచర్ల శేఖర్ బాబు, సమన్వయకర్తలు పాపగంటి రాజరత్నం, ఎర్నెస్ట్ పాల్, రాధాకృష్ణ, జిల్లా ప్రార్థన ధూప వేదిక కన్వీనర్ జార్జ్ ముల్లర్, ఖమ్మం జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన అధ్యక్షులు మశీద సంజీవరావు, ఐక్యవేదిక కోశాధికారి ఎలీషా, ఖమ్మం జిల్లా క్రిస్టియన్



జాయింట్ యాక్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ బాబు, తెలంగాణ ఐక్యవేదిక అధ్యక్షుడు లూకా రాజు, పాలేరు నియోజకవర్గ నాయకులు ఫిలిప్ శ్యాం బాబు, ఖమ్మం పట్టణ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు బాలస్వామి, నగర పాస్టర్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ సురేష్, ఖమ్మం రూరల్ మండలం పాస్టర్ ప్రెసిడెంట్ సంతోష్, వైస్ ప్రెసిడెంట్ రమేష్ పాల్సన్, చింతకాని మండలం అధ్యక్షులు కుమార్, మాజీ అధ్యక్షులు రాజు, సెక్రటరీ బోనకల్లు మండలం అధ్యక్షులు మోహన్, కమిటీ సభ్యులు ఖమ్మం నియోజకవర్గ నాయకులు జగన్, నందిపాటి అభిషేక్, గుడిమల్ల రత్నం నేలకొండపల్లి మండలం నాయకులు ప్రశాంత్, కూసుమంచి మండలం నాయకులు మనీషా, తిరుమలాయపాలెం మండలం నాయకుల అబ్రహం, తల్లాడ మండలం నాయకులు పీటర్, కల్లూరు మండలం నాయకులు భూషణం, మధిర మండలం నాయకులు జాన్, ఎర్రపాలెం మండలం నాయకులు మిషెల్, ముదిగొండ మండలం ప్రసాద్, జూలూరుపాడు మండలం వెంకట్, ఏనుకూరు మండలం ప్రమోద్, ఇతర నాయకులు పాల్గొని ప్రెస్ మీట్ లో మాట్లాడటం జరిగింది వీరీతోపాటు ఎన్.సి.సి, టి.సి.సి, ఏ.ఐ.సి.సి, ఆర్.సి.ఎం, సి.ఎస్.ఐ, ఎల్.ఇ.ఎఫ్, బాపిటిస్ట్ చర్చి ఆఫ్ క్రీస్ట్ మరియు బిషప్ జాకబ్ రెవ పి . ఎనోష్, మరియు ఇతర క్రైస్తవ మత పెద్ద లందరికీ విషయాన్ని తెలియపరచి వారి మద్దతును కోరడమైనదని తెలిపారు.

# అసైన్ భూముల్లో జలదోపిడి








**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి, ఏప్రిల్ 27**

జిన్నారం మండలం కొర్లకుంట శివారులో ని సర్వేనెంబర్ 35 అసైండ్ భూమిలో అక్రమ నీటి వ్యాపారం. మూడు పువ్వులు ఆరు కాయలు గా కొనసాగుతుంది నీటి వ్యాపారం అనుమతులు లేకుండానే చట్టాలను ఉల్లంఘిస్తూ భూగర్భ జలాలను తోడేస్తున్న నీటి మాఫియా రైతుల నుంచి లీజుకు తీసుకొని మరి దందా కొనసాగిస్తున్న నీటి మాఫియా లిగడ్డ పోతారం మున్సిపల్ పరిధిలో కళ్ళ ముందు ఇంత జరుగుతున్న కనీసం అడ్డుకున్న ప్రయత్నం చేయని రెవెన్యూ అధికారులు గ్రామస్తుల ఫిర్యాదు ఆధారంగా మున్సిపల్ కమిషనర్ ఏఈలకు లేఖ రాశానన్న తహసీల్దార్.. పేదలకు వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం పంపిణీ చేసి భూములో జలదోపిడి కొనసాగుతుంది రైతుల నుంచి బోర్లను లిజుకి తీసుకుని మరికొందరు రాత్రి పగలు తేడా లేకుండా భూగర్భ జలాలను తోడేస్తున్నారు ప్రతిరోజు లక్షల్లో ఆదాయాన్ని అర్జీస్తున్నారు ఇదంతా బహిరంగనే నడుస్తున్న అడ్డుకోవాల్సిన అధికారులు అటుపక్క తొంగికూడా చూడడం లేదు సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం లో కొనసాగుతున్న అక్రమనీటివ్యాపారంపై మీడియా టుడే అందిస్తున్న ప్రత్యేక కథనం... జిన్నారం మండలం కొర్లకుంట శివారులోని సర్వే నెంబర్ 35 అసైండ్ భూమి అందులో 99 ఎకరాలు అసైన్ భూములు ఉన్నాయి గతంలో ప్రభుత్వం వీటిని పేదలకు పంపిణీ చేసింది ఇందులో వ్యవసాయ పనులు మాత్రమే చేసుకోవాలి అని నిబంధనలు ఉన్నాయి కానీ పక్కనే ఉన్న గడ్డపోతారం పారిశ్రామలు ఉండడంతో కొందరు నీటి దందాలకు తెర లేపారు రైతుల నుంచి బోర్లను లీజుకి తీసుకొని సర్వేనెంబర్ 35 అసైన్డ్ భూముల్లో దాదాపు 50 పైగా బోర్లు ఉన్నాయి ఇవన్నీ కూడా వ్యవసాయ కనెక్షన్లనే ఉచిత విద్యుత్తు ఉపయోగిస్తూ ఈ బోర్లను వాడుకుంటున్నారు దాదాపు 50 ట్యాంకర్లను దందకోసం వినియోగిస్తున్నారు ఎలాంటి అనుమతులు లేకుండా చట్టాలను ఉల్లంగిస్తూ భూగర్భ జలాలను తోడేస్తున్నారు భూగర్భ జలాల పరిరక్షణ కోసం కృషి చేస్తామని చెప్తున్న అధికారులు ఈ దంధాన్ని చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. అధికారుల తీరు తీవ్ర విమర్శలకు పలావుతోంది... ఈ బోర్ల నుంచి వచ్చిన నీటి నిల్వలను నిలువ చేసేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసుకున్నారు బోర్ల నుంచి వచ్చే నీటిని నిలువ చేసేందుకు భారీ గుంతలు తవ్వి నేను ఇంకిపోకుండా టార్పిన్ కావర్ ను వాడుతున్నారు బోర్లను నిరంతరం నడిపిస్తూ ముందుగా గుంతలను నిలుపుతారు ఆ నీటిని టాంకర్ల ద్వారా తోడుకొని పరిశ్రమలకు అమ్మేస్తున్నారు కేవలం భూమి సాగుకోసం వాడుకోవాల్సిన భూములను నీటి దందాకు అడ్డాగా మార్చేశారు ఉచిత విద్యుత్ను దుర్వినియోగం చేస్తున్నారు..

**-ఆర్వో వాటర్ ను ఎక్కువ ధరకు అమ్ముతున్నారు**

అసైన్ భూముల్లో ఉన్న బోర్ల నుంచి తోడేస్తున్న ఈ నీటిని పరిశ్రమలకు డిమాండ్లను బట్టి ధర ఉంటుంది సాధారణ నీళ్లు అయితే ట్యాంకర్ కు నీటిని ?4,000 వరకు అమ్మి పోగు చేసుకుంటున్నారు, అదే ఆర్వో ప్లాంట్ ద్వారా తీసుకున్న నీళ్ల ద్వారా అయితే 7000 వరకు ఉంటుంది ఇలా లక్షల్లో అక్రమంగా సంపాదిస్తు భూగర్భ జలాలు ఏదేచ్ఛగా తోడేస్తున్నారు ఇంత జరుగుతున్నాయి పూర్తిస్థాయిలో ఈ దందాకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు ప్రయత్నించడం లేదు...

**జిన్నారం ఎమ్మార్వో దేవదాసు వివరణ**

జిన్నారం మండల పరిధిలోని కిష్టయ్య పల్లి కొర్లకుంట గ్రామాల్లో జరుగుతున్నఅక్రమ నీటి వ్యాపారం గురించి మా దృష్టికి వచ్చింది స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుల మీద ఆధారంగా గడ్డ పోతారం మున్సిపల్ ఏఈ తో పాటు కమిషనర్ కు లేఖ రాశారు సర్వేనెంబర్ 35లో 99 ఎకరాలు ఉంది అందులో ఎంత మేర అక్రమనీటి వ్యాపారం జరుగుతున్నది గుర్తించేందుకు చర్యలు ప్రారంభించాం ూరూ చట్టం కింద ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం

## మొక్కజొన్న రైతుల ఇబ్బందులు తెలుసుకొని ఆకస్మికంగా

# గద్వాల మార్కెట్ యార్డ్ ను సందర్శించిన ఎంపీ డీకే అరుణ



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 27**

జోగులాంబ గద్వాల జిల్లాలో మొక్కజొన్న రైతుల ఇబ్బందులు తీసుకొని అధికారులతో మాట్లాడిన ఎంపీ డీకే అరుణవెంటనే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.ప్రభుత్వానికి అసలు సోయి లేదు.. ముందు చూపు లేదు.అవగాహన లేదు రైతుల గురించి ప్రభుత్వం అసలు ఆలోచిస్తోందా అని ప్రశ్నించారురాష్ట్ర ప్రభుత్వం నిద్రపోతుందా..?లిసీఎం సొంత జిల్లాలో ఇటువంటి పరిస్తితి ఉంటే సీఎం కార్యాలయం ఏం చేస్తుంది. వ్యవసాయ శాఖ మంత్రి ఏం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మార్కెట్ యార్డులలో ఉన్న మొక్కజొన్న పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారురైతులు పెద్ద ఎత్తున మార్కెట్ కి మొక్కజొన్న తీసుకువచ్చిన,కొనుగోలు చేయడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని మార్క్ఫెడ్ జీఎం తో ఫోన్లు మాట్లాడిన ఎంపీ డీకే అరుణ వెంటనే మరిన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మల్దకల్, గట్టు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారుఎకరాకు 25 క్వింటాల్ మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నారు మిగిలిన మొక్కజొన్న రైతులను తీసుకువెళ్ళమంటున్నారనీ రైతులు ఎంపీ ముందు వాపోయారు జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 2లక్షల 70 వేల మొక్కజొన్న పంట పండింది.మీఠా 2400 రూపాయలు ఉన్న రైతులు రోజుల తరబడి పడిగాపులు కాయలేక బయట తక్కువ ధరకు మొక్కజొన్న అమ్ముకొని,700 నుంచి 800 రూపాయలు క్వింటాల్ కి నష్టపోతున్నారు .జిల్లాలో ఏ పంట ఎన్ని ఎకరాలలో రైతులు సాగుచేశారు అనే సమాచారం అధికారుల వద్ద ముందస్తుగా ఉన్న పంట చేతికి వచ్చే సమయం అని తెలిసి కూడా కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించారనారుఅధికారులకు ముందు చూపు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారుఇప్పటివరకు మార్కెట్ యార్డుకు వచ్చిన మొక్కజొన్న ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేసి గోదాములకు తరలించాలనారురైతుల నుంచి మొక్కజొన్న కొనుగోలు చేసిన గోదాములకు తరలించక పోవడంతో రైతులు ఇక్కడే ఉండి కాపల కాయల్సి వస్తుందనారు ఒక్కో రైతు పది నుంచి పదిహేను రోజులు మార్కెట్ యార్డులలో పంటకు కాపల కాస్తున్నారు.మొక్కజొన్న నింపేందుకు సంచులు సరఫరా చేయలేకపోవడంతో బయట అధిక ధరలకు రైతులు కొనుగోలు చేస్తే సగం ధర మాత్రమే రైతులకు చెల్లిస్తున్నారు ఆ విధంగా కూడా రైతులు నష్టపోతున్నారుసంచులు, హమాలీలు, ట్రాన్స్పోర్ట్ లారీలు లేవని అధికారులు చెబుతున్నారు.రైతులు పదిహేను రోజులు మార్కెట్ యార్డులలో ఉంటే వారికి ఎంత నష్టం జరుగుతుందో ఆలోచించండి.రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోరు రైతు భరోసా పూర్తి స్థాయిలో ఇవ్వరు సకాలంలో చెల్లించారు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర రైతులకు అందేలా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అయ్యింది తప్ప రైతులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు అని అన్నారు మార్కెట్ యార్డులో రైతులకు కనీసం త్రాగునీటి సౌకర్యం కల్పించడం లేదు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి కొనుగోలులో ఆలస్యం లేకుండా చూసి రైతులు నష్టపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.ని.రెడ్డి బిజెపి నాయకులు కృష్ణం రాజు అమరవాయి మురళీధర్ రెడ్డి రజక నరసింహ రఘు గౌడ్ బెల్లం నరసింహ మల్దకల్ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ పార్క్ పనులు వేగవంతం చేయండి

### సీఎం పర్యటనకు సిద్ధం చేయాలి జగ్గారెడ్డి ఆదేశం

### మే 10లోగా పూర్తి చేయాలి

**సంగారెడ్డిజిల్లామీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 27**

3 కోట్లతో చేపడుతున్న రాజీవ్ పార్క్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం పార్క్లో పర్యటించి పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు.పార్క్ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న బ్లాక్ గ్రానైట్ స్థానంలో కొత్త టైల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పాడైన మ్యూజిక్ ఫౌంటెన్ స్థానంలో ఆధునిక సదుపాయాలతో కొత్త మ్యూజిక్ ఫౌంటెన్ ఏర్పాటు చేసి, ప్రతిరోజూ సాయంత్రం రెండు పాటలతో నడిచేలా చూడాలని కాంట్రాక్టర్కు సూచనలు చేశారు.

**అధునాతన సౌకర్యాలపై దృష్టి**

**లేజర్ ఫౌంటెన్, పాండ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు**

ప్రస్తుతం మంజూరైన రూ.3 కోట్లతో కేవలం పునరుద్ధరణ పనులకే సరిపోతాయని అధికారులు వివరించగా, మిగిలిన అభివృద్ధి పనుల కోసం పూర్తి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జగ్గారెడ్డి ఆదేశించారు. 2డీ, 3డీ లేజర్ ఫౌంటెన్లు, ప్రత్యేక కృత్రిమ పాండ్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. పాండ్లో పెడల్ బోట్లు ఏర్పాటు చేసి, సందర్శకుల కోసం చుట్టూ బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు.
పార్క్లో స్కేటింగ్ గ్రౌండ్ ఏర్పాటు పనులు కూడా కొనసాగుతున్నాయని



అధికారులు వెల్లడించారు.

**సీఎం పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు**

**గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, కాంపౌండ్ వాల్ పూర్తి చేయాలి**

సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డి పర్యటన నేపథ్యంలో మే 10లోగా గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, కాంపౌండ్ వాల్ నిర్మాణాలను పూర్తి చేయాలని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. పార్క్ ముందు భాగంలోని పనులు పూర్తిచేసి ముఖ్యమంత్రితో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీఈ, నాయకులు అనంత్ కిషన్, సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్తోనే తెలంగాణ సాధన

### ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన పార్టీ బిఆర్ఎస్ - మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్

### పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు- బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 27**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తెలంగాణ రాష్ట్ర సాధనకు కీలక మలుపుగా నిలిచిందని మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులుఅన్నారు కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన ఉద్యమం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిందని పేర్కొన్నారు.మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ కోసం ఎన్నో దశాబ్దాలుగా కొనసాగిన పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ ఒక వేదికగా మారిందన్నారు. కేసీఆర్ దూరదృష్టి, పట్టుదల వల్లే ఉద్యమం సాఫల్యం సాధించిందని తెలిపారు.తెలంగాణ ఉద్యమ కాలంలో విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఏకమై బిఆర్ఎస్కు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, ప్రాంతీయ అసమానతలను తొలగించేందుకు పార్టీ నిరంతరం కృషి చేసిందన్నారు. ఆ పోరాట ఫలితంగానే 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని చెప్పారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లిందన్నారు. రైతులకు సాగునీరు, 24 గంటల విద్యుత్, పేదలకు గృహాలు, మహిళలకు ఆర్థిక సహాయం వంటి అనేక పథకాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిందని వివరించారు. గ్రామీణ అభివృద్ధి, పట్టణ మౌలిక వసతుల మెరుగుదలలో కూడా ప్రభుత్వం విశేష కృషి చేసిందని తెలిపారు.ప్రస్తుతం కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తోందని, భవిష్యత్తులో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకిరెడ్డి.కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ గడ్డమీద కృష్ణ గౌడ్,లింగారెడ్డి,కౌన్సిలర్లు దీపక్ కుమార్,సోహెల్, మాజీ కౌన్సిలర్ లు మాయ. మల్లేశం, చంద్రకళ, విజయలక్ష్మి, ఆర్కే శ్రీనివాస్,నాయకులు ప్రభు రెడ్డి, ఏనుగుల రాజు,గట్టేష్, సాదిక్, ఇందాద్, సాయ గౌడ్, ఇస్మాయిల్, సునీల్, సాయికుమార్,మహిళా నాయకురాలు రాధా,లత తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

### ప్రగతి ప్రస్థానానికి జైత్రయాత్ర

**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 27:**




గరిడేపల్లి మండల కేంద్రంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సారథంలో రాష్ట్రం ఎన్నో రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకెళ్లింది. నేడు రాష్ట్రంలో నియంత పరిపాలన నడుస్తున్నదని , రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అని తెలిపారు. గరిడేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పతాని సైదులు జెండా ఆవిష్కరించరూ, పెండెం శోభారాణి ధనయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ,స్వప్న వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పెండెం వెంకట్ రాములు గౌడ్,మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, మాజీ ఉప సర్పంచ్ సైదాబీ రాజమహమ్మద్,వార్డ్ నెంబర్ మోదాల అంజయ్య ,అంకమ్మ కాశి, మండల సీనియర్ నాయకులు గట్టి గొప్పల సత్యనారాయణ రెడ్డి బండ్ల గోపాల్ , కానుగు నగేష్, గూడపూరి లక్ష్మయ్య, , ప్రధాని వీరస్వామి, యడవల్లి రామక్రిష్ణ ,మేక హనుమంతరావు,,వేణు, చిట్యాల లింగయ్యతదితరులు పాల్గొనడం జరిగింది.

# విప్లవోద్యమ అరుణ తార వీసాల గోవిందు

**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 27:**




గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో సిపిఐ యం యల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకుడు, అఖిల భారత రైతు కూలీ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు వీసాల గోవిందు 14వ, వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపం వద్ద పార్టీ సీనియర్ నాయకులు మా శెట్టి అంజయ్య జండా ఆవిష్కరించి నివాళ్లు అర్పించారు.అనంతరం పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి మేకల కనకారావు లు పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ వీసాల గోవిందు కమ్యూనిస్టు పోరాటాలకు కంచుకోటగా విప్లవోద్యమాల పోరుఊటగా పేరుగాంచిన వెలిదండ గ్రామంలో జన్మించాడని,చదువుకునే వయసులోనే విప్లవ జెండాను అందుకొని మందుకు సాగాడని అన్నారు. పీడిత ప్రజల సమస్యల పరిష్కారంకోసం ఈ ప్రాంత ప్రజా ఉద్యమాలలో అగ్రభాగాన నిలిచిన వ్యక్తి అని తెలియజేశారు. బూర్జువా పాలకవర్గ ప్రభుత్వాలకు మోకరిల్లకుండా, అనేక నిర్బంధాలు, దాడులు, చిత్రహింసలు ఎదురైనా ఏనాడు వెనకడుగు వేయలేదని, విప్లవ బావుటాకు ద్రోహం చేయలేదని గుర్తు చేసుకున్నారు. తను నమ్మిన బాటలో తుది వరకు పయనించి అస్తమించిన నికార్సయిన పోరు పతాక అని కొనియాడారు. నేడు గతాన్ని మరిచి గాలివాటనికి కొట్టుకు పోతున్న తరం వీసాలగోవిందు లాంటి అనేక మంది వీరుల త్యాగాల సాక్షిగా ఆలోచించి అడుగులు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్, పార్టీ సీనియర్ నాయకులు చనగాని సాంబయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కామల్ల శ్రీను, అరుణోదయ జిల్లనాయకుడు గండు నాగేష్, చింతమల్ల అంజయ్య, కారంగుల నరేష్, అలవాల శ్రీను, పర్వతాలు, గండు నాగేష్, వీసాల బ్రహ్మయ్య, గండు మల్లయ్య, గండు రాంబాబు, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మేకల రాజేశ్వరి, పోటు శ్రీ హరి, తాళ్లూరి సూర్యం,నెమ్మది బిక్షం, పోటు మంగమ్మ, జిలకర ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 27:**



అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ అన్నారు. సోమవారం గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎండను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ఉదయం 06గంటలకు వచ్చి 10గంటల వరకు పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు టెంట్ మరియు మంచి నీరు, మెడికల్ కిట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, గరిడేపల్లి మాజీ సర్పంచ్ మంగతి సైదానాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్వాలలో ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధిఏప్రిల్ 27**

జోగులాంబ గద్వాల జిల్లా స్థానిక పాత బస్ స్టాండ్ షకూర్ కాంప్లెక్స్ నందు వెల్ కేర్ పాలి క్లినిక్ లో ఉచిత వైద్య శిబిరంను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి వైద్య శిబిరంలో ప్రారంభించరు ఎమ్మెల్యే కి పాలి క్లినిక్ యాజమాన్యం శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ్ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ వైస్ ఛైర్మెన్ శంకర్ కౌన్సిలర్ బాబర్ గోవిందు మాజీ కౌన్సిలర్స్ మురళి ఇసాక్ నాయకులు బంగి సుదర్శన్ వంట భాస్కర్ మైలగడ్డ చంద్రశేఖర్ చిరు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ మున్సిపాలిటీలో నలుగురు కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక



**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 27**

మెదక్ మున్సిపల్ కో అప్షన్ సభ్యుల ఎన్నిక సమావేశం చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ అధ్యక్షతన జరిగింది.సమావేశానికి ముఖ్య అతిధి గా హాజరైన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ మెదక్ మున్సిపల్ కోఆప్షన్ ఏకగ్రీవంగా ఎన్నిక ఇటీవల బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు గైర్హాజరు. మెజార్టీ సభ్యులు కాంగ్రెస్ ఉండటంతో నలుగురు కాంగ్రెస్ కో అప్షన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంమున్సిపల్ కోఆప్షన్ గా రాగి వనజ, గౌరీ చర్ల అనూష. కొరివి రాములు. ఎండి తహర్. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారుఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి .మున్సిపల్ కౌన్సిలర్లు అరుణార్చి వెంకటరమణ, శివరామకృష్ణ, గంటా సంపత్, కాజా సోహెల్ మొయినుద్దీన్,మామిళ్ల ఆంజనేయులు, బట్టి.ఉదయ్ మరి కొంతమంది కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కో ఆప్షన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక అవడంతో వారికి టిఆర్ఎస్ పార్టీ తరపున మామిళ్ల ఆంజనేయులు కౌన్సిలర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులైన వాళ్ళందరికీ వెంటనే ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆందోళన

**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 27:**

గరిడేపల్లి ఈరోజు అబ్బిరెడ్డి గూడెం గ్రామపంచాయతీ ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైనవ్యవసాయ కార్మికులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ డిమాండ్ చేశారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి 25000 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకొచ్చి రెండున్నర సంవత్సరాలైనా అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు, వెంటనే వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి 12,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఇఫలమవుతుందని అన్నారు, ఒక ఆర్టీసీ బస్సు కరెంట్ బిల్లు మినహా ఏమీ అమలు చేయడం లేదని పెన్షన్లు ఇందిర ఇండ్లు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, ఇవన్నీ ఉచిత హామీలే తప్ప అమలు కావటం లేదని యాకూబ్ అన్నారు అనంతరం పంచాయతీ కార్యదర్శి పెండెం



నాగమణి కి మెమొరండ ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో సువర్ణ సైదమ్మ రోశమ్మ గోవాడ కుమారి నిర్మల వెంకటరమణ చిలక బత్తిని సుజాత సునీత ఎంకమ్మ మరియమ్మ సైదమ్మ హమీనా లక్ష్మి మార్కపుడి వీరస్వామి నాగమణి సాయి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ వైద్యులకి మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**-ఎస్ ఆర్స్‌కి ఆరు నెలల స్టైఫండ్ చెల్లించాలి**

**-.సురేష్, తెలంగాణ మెడికల్ -కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి**

**-ఏఐటియుసి ఆధ్వర్యంలో జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర కి వినతిపత్రం**




**మహబూబ్‌నగర్, ఏప్రిల్,27(మీడియా టుడే):-**

మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు డాక్టర్స్ కి మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఆసుపత్రి ఎస్ ఆర్స్ డాక్టర్స్ కి ఆరు నెలల పెండింగ్ స్టైఫండ్ తక్షణమే అందించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆసుపత్రి కాంట్రాక్టు డాక్టర్స్ కు మూడు నెలల పెండింగ్ వేతనాలు, ఆసుపత్రి ఎస్ఆర్సికి ఆరు నెలల స్టయిఫండ్ ఇవ్వాలని, ఎన్ హెచ్ ఎం సిబ్బందికి ఆరు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తో కలిసి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రంగా అజ్మీర కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మహబూబ్నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రభుత్వ డాక్టర్లతో సమానంగా తమ ఆరోగ్యాలను,ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు వైద్యులకు రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలలకు వేతనాలు పెండింగ్లో ఉంచడం సబబు కాదని అన్నారు.ప్రతి సామాన్య ప్రజలకు ప్రభుత్వ వైద్యం సంకల్పానికి వారధిగా కాంట్రాక్ట్ వైద్యులు సేవలందిస్తున్నారని అన్నారు. అలాగే ఆసుపత్రిలో ఎస్ ఆర్స్ సిబ్బందికి గత ఆరు నెలలుగా స్టైఫండ్ పెండింగ్లో ఉన్నదని దీనితో ఎస్ ఆర్స్ సిబ్బంది తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విధుల కోసం రవాణా ఖర్చులకు కూడా అప్పులు చేసే దుస్థితి నెలకొన్నదని అన్నారు. మరియు ఆస్పత్రిలోని ఎన్ హెచ్ ఎం సిబ్బందికి ఆరు నెలల వేతనాలు బకాయిలో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం మానవత దృక్పథంతో తక్షణమే పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం. మధుసూదన్ రెడ్డి, కాంటాక్ట్ వైద్యులు,ఎస్ఆర్ సిబ్బంది డాక్టర్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని తెలుసుకుందాం రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**రాజ్యాంగ రక్షణ సమితి - (ఆర్ఆర్ఎస్) - తెలంగాణ**

**అవగాహన కార్యక్రమం**

**ఖమ్మం ఏప్రిల్ 27(మీడియా టుడే)**



ఖమ్మం నగరం: "రాజ్యాంగాన్ని తెలుసుకుందాం - రాజ్యాంగాన్ని కాపాడు కుందాం" అనే ప్రధాన లక్ష్యంతో రాజ్యాంగ రక్షణ సమితి ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ నందు టీఎన్జీవోస్ కాలనీ 22వ వార్డులో నిర్వహించిన అవగాహన సభ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజ్యాంగ రక్షణ సమితి వ్యవస్థాపకులు డాక్టర్. ఎమ్. ఫ్ గోపినాథ్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి ప్రాణాధారం అని ప్రతి పౌరుడు దానిని తెలుసుకోవడం కాపాడుకోవడం అత్యవసరం అని స్పష్టం చేశారు. రాజ్యాంగ విలువలు కేవలం పుస్తకాల్లో కాకుండా ప్రజల జీవితాల్లో ప్రతిబింబించాలి అని పిలుపునిచ్చారు. డిలిమిటేషన్ గురించి వివరిస్తూ దక్షిణ భారతదేశానికి జరుగుతున్న అన్యాయాన్ని ఏ విధంగా అయితే మనం హక్కులు కోల్పోతున్నాము రాజ్యాంగంలో ఉన్నవి పార్లమెంట్ లో మన యొక్క మెజారిటీని మనం కోల్పోయే అవకాశాలు ఉన్నాయని వివరించడం జరిగింది అదేవిధంగా మహిళ బిల్లులో అనేక లోపాలు ఉన్నాయి అని వివరిస్తూ మహిళలకు కావాల్సింది 33% రిజర్వేషన్స్ కాదు 50% అందించాలని కోరుకుంటూ 50 శాతం ఉన్నటువంటి మహిళ లందరికీ కూడా వారి యొక్క రిజర్వేషన్ వారి వాట వారికీ కేటాయించాలి అందులో మనమందరం కూడా సపోర్ట్ చేయాల్సి నటువంటి బాధ్యత ఉందన్నారు మహిళ లందరూ కూడా తెలుసు కోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని విరించడం జరిగింది. అతిథిగా విచ్చేసిన ఎల్లయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని తెలుసు కోవడం ప్రతి పౌరుని బాధ్యత అని స్వేచ్ఛ సమానత్వం సోదరభావం ఈ సర్వహక్కులు ఎక్కడైనా ఉండవచ్చు ఎక్కడైనా జీవించొచ్చు ప్రతి పౌరుడు జీవించేటువంటి మౌలిక సదుపాయాలను కూడా కల్పించే హక్కులు ఈ భారత రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నాయి కావున ఈ దేశం లో ఉన్న ప్రతి పౌరుని యొక్క బాధ్యత కూడా భారత రాజ్యాంగం వహిస్తుంది దాని యొక్క మూల సూత్రాన్ని మనం అందరం కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని వివరించారు ఈ అవగాహన కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని కోరారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు టేక్మాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ బాధ్యత మన అందరి మీద ఉందని ప్రతి ఇంటిలో ఒక రాజ్యాంగ గ్రంథం ఉండాలని ప్రతి వ్యక్తి దానిని చదవాలని సూచించారు. భారతదేశం రాజ్యాంగంలో లోబడి పని చేస్తుంది అంతిమంగా సుప్రీం రాజ్యాంగమే అని వివరించారు తదుపరి ఉపాధ్యక్షులు యాస వెంకటరెడ్డి తమ సందేశంలో రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప పత్రం అని దానిని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవడం సమాజ పురోగతికి కీలకమని వివరించారు. జనరల్ సెక్రటరీ చిలకపత్తిని కనకయ్య మాట్లాడుతూ రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు అమూల్యమైనవని వాటిని కాపాడుకోవడం కోసం ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని చక్కగా వివరించారు. రాష్ట్ర నాయకులు మల్లెల లక్ష్మీపతి తమ ప్రసంగంలో భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరిస్తూ ఇది ప్రతి పౌరుని జీవనానికి ఆధారం అని పేర్కొన్నారు.ప్రభాకర్ చారి మాట్లాడుతూ ముస్లింలకు ఖురాన్ క్రిస్టియన్లకు బైబిల్ హిందువులకు భగవద్గీత ఎంత పవిత్రమో భారత పౌరులందరికీ రాజ్యాంగం కూడా అంతే పవిత్రమని భావించాలని పిలుపు నిచ్చారు. రాజ్యాంగ రక్షణ యాత్రలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర నాయకులు రాజ్యాంగ రక్షణ సమితి మహబూబాద్ జిల్లా ప్రతినిధులు చిలకబత్తిని మాణిక్యరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని తెలుసుకునే అవసరం ఎంతైనా ఉందని అదేవిధంగా ఒక చక్కటి పాట ద్వారా వివరించడం జరిగింది. మహిళా ప్రతినిధి హెల్త్ సూపర్వైజర్ మాట్లాడుతూ ఈరోజు మనం పొందుతున్న విద్య ఉద్యోగాలు గౌరవం అన్నీ రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ఫలితమని ముఖ్యంగా రిజర్వేషన్ల ద్వారా అనేక మంది అభివృద్ధి చెందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు కూడా పాల్గొని తమ అభి ప్రాయాలను వ్యక్తపరిచి రాజ్యాంగ రక్షణ కోసం కలిసి పనిచేయాలని వ్యక్తం చేశారు. సభాధ్యక్షులుగా రాష్ట్ర నాయకులు తెలగమళ్ళ గోవింద్ వ్యవహరించగా ఈ కార్యక్రమం రాజ్యాంగ రక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాజ్యాంగ రక్షణ సమితి పిలుపునిస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడే ఈ మహత్తర ఉద్యమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రాజ్యాంగ విలువలను తెలుసుకుని వాటిని వచ్చే తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని వివరించారు.


# శివ్వాయిపల్లిలో మహిళల భద్రతపై అవగాహన




**మెదక్ (మీడియా టుడే ) ఏప్రిల్ 27**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీపీ ఆదేశాల మేరకు మెదక్ భరోసా సెంటర్ బృందం శివ్వాయిపల్లి గ్రామంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు లింగ వివక్షత, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, స్త్రీ వివక్ష, లింగ పక్షపాతం, పితృస్వామ్య వ్యవస్థ వంటి అంశాలపై వివరించారు. మహిళలు, బాలికల హక్కులు, భద్రత, సమానత్వం, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించారు.బాల్య వివాహాలను అరికట్టడం, మహిళలకు గౌరవం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలపై వేధింపులు, అన్యాయం జరిగినప్పుడు వెంటనే పోలీసులను లేదా భరోసా సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు, యువత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చింతమల్ల శ్రీకాంత్ ఉషారాణిల వివాహ వేడుకలో దాసరి శ్రీను



**ఖమ్మం ఏప్రిల్ 27 (మీడియా టుడే)**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామ వాస్తవ్యులు చింతమల్ల శ్రీకాంత్ ఉషారాణిల వివాహ వేడుకలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను పాల్గొని వధు వరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎల్ బాబురావు, ఆర్ రాజేంద్రకుమార్, ఎస్ నాగేశ్వరరావు, రమేష్, డాక్టర్ ఎన్.పీ వీరస్వామి, జంగాల ప్రకాష్ బాబు తదితరులు వివాహ వేడుకలో పాల్గొని వధు వరులను ఆశీర్వదించారు

# వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

**నిరంతర పర్యవేక్షణ అవసరం - కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి..**

**ఇప్పటి వరకు 880. మంది రైతుల నుండి**

**4270. 040 మెట్రిక్ టన్నులు కొనుగోలు -**

**38 మంది రైతులకు -42 లక్షల రూపాయలు ఎకౌంట్లో జమ**

**వేసవి జాగ్రత్త లు తీసుకోండి - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (మీడియా టుడే) 27**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరగాలని.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్బంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరగాలని ఇప్పటి వరకు 880. మంది రైతుల నుండి 4270. 040 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని 38 మంది రైతులకు -42 లక్షల రూపాయలు ఎకౌంట్లోజమ చేసే మన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు...మూడు దశల్లో టోకెన్ పద్ధతి ని పెట్టడం జరిగిందని.. దీనిని ఆయా శాఖల అధికారులు తూచ తప్పకుండ పాటించాలని తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తేమ శాతం వచ్చిన ధాన్యం వేగం గా కొనుగోలు అవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం బస్తాలను తరలించాలన్నారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా తగు లారీలను నిర్వాహకులు కేంద్రాలకు సరైన సమయం లో వచ్చేలా పర్యవేక్షణ చేయాలనీ కలెక్టర్ సూచించారు. వేసవి ఎండల నేపథ్యంలో.. రైతులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని,ఇచ్చిన టోకెన్ ల ఆధారంగా కేంద్రాలకు రావాలన్నారు అలాగే కేంద్రాలలో తాగు నీరు, నీడ తదితర మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్, సివిల్ సప్లై మేనేజర్ జగదీష్, తాసిల్దార్ సింధు రేణుక ,ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ పనులు, ఊరు సమస్యలు పక్కనపెట్టి పార్టీ పనుల్లో నిమగ్నమైన గ్రామపంచాయతీ సిబ్బంది

**చిలుకూరు :-ఏప్రిల్ 27(మీడియా టుడే )**



చిలుకూరు మండలం చెన్నారి గూడెం గ్రామంలో దీ=హా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్, సిబ్బంది దీ=హా పార్టీ జెండా ఆవిష్కరణ పనులు చేస్తున్నారు ప్రభుత్వ పనులు గ్రామపంచాయతీ పనులు ప్రజల సమస్యలు చూడవలసిన వీళ్లు పార్టీల కోసం, పార్టీ పనుల కోసం తాపత్రయపడుతూ పనిచేస్తున్నారు పార్టీలకు అతీతంగా ఉండవలసిన గ్రామపంచాయతీ సిబ్బంది ఇలా పనిచేయడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు గ్రామపంచాయతీ సిబ్బంది వాళ్లు పార్టీలకు సంబంధించిన వారు కాదు ప్రభుత్వానికి సంబంధించిన వారిని గ్రామంలో ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పాటుపడాలే తప్ప ఏ పార్టీకి పనిచేయకూడదు అని గ్రామ ప్రజలు వాపోతున్నారు ఊరు సమస్యలు తీర్చుటలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిని పార్టీ పనులకు ఆ గ్రామ కార్యదర్శి ఏ విధంగా పంపారని ఆ గ్రామలో కొంతమంది విద్యావంతులు ప్రశ్నిస్తున్నారు

## వట్టిపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన : గజ్వేల్ ఏఎంసీ చైర్మన్



**జగదేవ్ పూర్,ఏప్రిల్ 27 ,మీడియా టుడే,**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు సరైన మద్దతు ధర లభిస్తుందని, కావున రైతులందరూ ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో ఐకేపీ (×ఖూ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ విద్యాధర్ మరియు ఐకేపీ సిబ్బందితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ నాగరాజు, ఐకేపీ సిబ్బంది మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శ


**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్**

**జనగామ జిల్లా మీడియా టుడే ఏప్రిల్ 27:**



కొడకండ్ల మండల పరిధిలోని రేగులతండా గ్రామానికి చెందిన, సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, గుగులోతు,మాల్సు ర్ ఆకాలమరణం చెందగా సోమ వారంరోజు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించి, అన్ని వేళలో కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించినారుఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహా నాయక్, శివకుమార్,కొడకండ్ల అధ్యక్షులు మసురం,రవిందర్, మాజీ ఎంపీటీసీ,యాకయ్య, పనస శ్రీనివాస్, ఎన్నంశ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జనగామ జిల్లా మీడియా టుడే ఏప్రిల్ 27:**

కొడకండ్ల మండల కేంద్రంలో సోమవారం రోజు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొనిమండల పార్టీ కార్యాలయంలో సిందే రామోజీ అధ్యక్షతన ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించి ఉత్సాహభరిత వాతావరణంలో సంబరాలు జరిగాయి ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ తెలంగాణ కోసం నిరంతరం పోరాడిన పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ పదేళ్ల పాటు అభివృద్ధి పథంలో నడిపించిన పార్టీ ఒక్కటే బీఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణే జెండాగా తెలంగాణే ఎజెండాగాప్రజల ఆశయాలను నెరవేర్చిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. ఈ సందర్భంగాపాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీబీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు,పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులుభారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలంగాణ గర్వం బీఆర్ఎస్ పార్టీ ధర్మం

# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

**విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సేవా ప్రముఖ్ బండారి రమేష్**

**పాడి పంటలకే కాదు సృష్టి సమతుల్యత కూడా గోవు ఆధారం**

**మీడియా టుడే షాద్ నగర్ ఏప్రిల్ 27**




గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని గో సండే కార్యక్రమంలో భాగంగా ఈరోజు మహబూబ్ నగర్ జిల్లా బాల్నగర్ మండలం ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసిన విశ్వహిందూ పరిషత్ మరియు హిందు వాహిని నాయకులు,విశ్వహిందూ పరిషత్ ప్రాంత నాయకులు బండారి రమేష్ మాట్లాడుతూ భారతదేశంలో గోవుకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది ఒక మనిషి పొద్దున లేచినప్పటి నుండి తన రోజు ముగిసే వరకు గోవు ఆధారిత ఉత్పత్తులతో తన జీవనాన్ని కొనసాగించడం, అదే గోవు ఆధారంతో వ్యవసాయం, పాల పరిశ్రమలు మరియు పౌష్టికాహార ఉత్పత్తులలో కీలక పాత్ర పోషిస్తుంది గోమాతగా పూజించడం హిందూ ధర్మంలో భాగం గోమాతను హిందూ పురాణాలలో కామదేనువుగా వివరించడం జరిగింది గోమాత సకల దేవతలను తన శరీరంలో ఆశ్రమం కల్పించి గోవును పూజించిన ప్రతి ఒక్కరికి తన ఆశీస్సులు అందజేస్తుంది అటువంటి గోమాతను విదర్మీయులు చంపుతూ గోమాంసం భుజిస్తు హిందూ సంస్కృతి సంప్రదాయాలను హేళన చేస్తున్నారు, భారతదేశంలో పుట్టిన ప్రతి హిందూ పౌరుడు గోవును అమ్మగా భావించి గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించే వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పోరాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో చెట్ల వెంకటేష్ , మార్వాడీ సంఘం నాయకులు గోపి కిషన్ ,శంకర్ లాల్ లాహుట్టి, మహావీర్ ,భారత్ ,రాజు, విపుల్ ,మల్లేష్ ,సతీష్, ఉప్పల సంతోష్ ,బుల్లెట్ రాజు, తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేటలో ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం

**- గులాబీ జెండా ఆవిష్కరణ, నేతల సందేశాలు**



**వరంగల్ జిల్లా బ్యూరో , ఏప్రిల్ 27,మీడియా టుడే.**

నర్సంపేట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద గులాబీ జెండాను ఆవిష్కరించి, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలనుసారం ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపెల్లి రవీందర్ రావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించి, ప్రజల ఆశయాలను నెరవేర్చిన ఉద్యమ శక్తిగా నిలిచిందని పేర్కొన్నారు. ఉద్యమం నుంచి అధికారానికి, ప్రతిపక్షంలోనూ ప్రజల పక్షాన నిలబడిన పార్టీగా బీఆర్ఎస్ ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు.ప్రస్తుత పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, సంక్షేమ పథకాలు తగ్గిపోవడం, అభివృద్ధి నిలిచిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల్లో మార్పు కోసం బీఆర్ఎస్ పట్ల మళ్లీ ఆశలు పెరుగుతున్నాయని అన్నారు.పోరాటాల పునాదిపై ఎదిగి, ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ పార్టీ, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని నేతలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, రూరల్ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, బీఆర్‌టీయూ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, మహిళ విభాగం ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగం సభ్యులు మరియు పట్టణ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన బస్ స్టాండ్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

జనగామ జిల్లా మీడియా టుడే ఏప్రిల్ 27:

పాలకుర్తి మండలంలోని లక్ష్మినారాయణపురం గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ పొడిశే అశోక్ తన తల్లి పేరు మీద నూతన బస్టాండ్ ను నిర్మించగా సోమవారం రోజు ఉదయం రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని బస్టాండ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా నేటి సమాజంలో కొందరు నాయకులు తమ స్వార్థం కోసమే పని చేస్తున్నారు తప్ప సమాజం కోసం చేయడం లేదని అన్నారు. సమాజంలో మంచి పేరు చిరస్థాయిగా ఉండాలంటే ప్రజాసేవ చేసి ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేయాలని తెలిపారు. లక్ష్మీనారాయణపురం గ్రామంలో ప్రజలు బస్ స్టాండ్ లేక ఎండలో, వానలో నిలబడుతు ప్రయాణాలు చేసే వారు అధి చూసిన గ్రామ ఉప సర్పంచ్ పొడిశే అశోక్ తన తల్లి పొడిశే సోమ నర్సమ్మ పేరు మీద బస్ స్టాండ్ నిర్మించి ప్రయాణికులకు నీడను కల్పించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకోవాలని తెలిపారు. ఈ బస్



స్టాండ్ ఏర్పాటు వాళ్ల ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగు పడుతాయి. విద్యార్థులకు టౌన్ కి వెళ్ళే ప్రయాణికులకు ఉపయోగకరం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో మాజీ మంత్రి ఎర్రబెల్లి




**జనగామ జిల్లా మీడియా టుడే ఏప్రిల్ 27:**

బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రోజు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలో పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేసి బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు జరిగిన ప్రస్థానంలో అనేక ఒడుదుడుకులు ఎదురైనా తెలంగాణ సాధన లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన ఈ ఉద్యమం శక్తివంతమైన పార్టీ నేడు రాజకీయ శక్తిగా మారిందని,తెలంగాణ అభివృద్ధి,సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి,బబ్బురి శ్రీకాంత్ గౌడ్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్,చింత రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రాంసింగ్ నాయక్,జిల్లా,మండల,గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు,ఆయా గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు,యువజన నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెదక్ మున్సిపల్ నందు టిఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ





**మెదక్ (మీడియా టుడే) ఏప్రిల్ 27**

మెదక్ మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో అధిక స్థానాలు సంపాదించినప్పటికిని బిఆర్ఎస్ సభ్యులు ఒక్కొక్కరిగా కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 33 వార్డులకు గాను టిఆర్ఎస్ కౌన్సిల్ సభ్యులు 15 మంది ఎన్నుకోబడ్డారు. 14 మంది కాంగ్రెస్, ఇద్దరు బిజెపి అభ్యర్థులుగా ఒక బీఎస్పీ నుండి ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్మన్ మహిళా రిజర్వు కాగా అప్పుడు బిజెపి బిజెపి కౌన్సిలర్లు ఉండడం బీఎస్పీ పార్టీ నుండి గెలిచిన అభ్యర్థి కాంగ్రెస్ పార్టీలో చేరడం దీంతో చైర్మన్ ఎన్నికకు మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ ఎక్స్ అఫిషియో ఓటు వేయడంతో మున్సిపల్ చైర్మన్గా కానుగు రాధిక భూపతి రాజ్ ఎన్నికయ్యారు. అప్పటినుండి కొద్దిరోజులు తటస్థంగా ఉన్న టిఆర్ఎస్ కౌన్సిలర్ తిరిగి కో ఆప్షన్ ఎన్నికల సమయంలో ఒక్కొక్కరుగా తిరిగి కాంగ్రెస్ లో చేరడం జరిగింది. సోమవారం నాడు జరిగిన కో -ఆప్షన్ సభ్యుల ఎన్నికలలో కూడా కొందరు టిఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో కాంగ్రెస్కు చెందిన నలుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో మెదక్ మున్సిపల్ నందు టిఆర్ఎస్ సంఖ్య తగ్గుతూ కాంగ్రెస్ కౌంటర్ల సంఖ్య పెరుగుతూ ఉంది. ఏది ఏమైనా ప్రజలు ఇచ్చిన తీర్పును కాదని కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ఏవైతే ఆశలు చూపించి వారి వైపు చెప్పుకోవడం బి ఆర్ ఎస్ నుంచి గెలిచిన కౌన్సిల్లా వార్డు ఓటర్ ఈ విధంగా కాంగ్రెస్లో చేరడం సబబుగా లేదని అంటున్నారు.

# మర్కుక్‌లో ఘనంగా బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ



**మర్కుక్ ఏప్రిల్ 27 (మీడియా టుడే)**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి బి ఆర్ ఎస్ జెండాను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమ సంస్థగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని సాధించి, రాష్ట్రం పురోగతి సాధించిన గులాబీ జెండా 25 వసంతాలు పూర్తిచేసుకుని 26 వసంతంలోకి అడుపెట్టిందని అయన అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందని భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీల నాయకులు ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుల్లె రాణి మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ సాయిని మహేష్, మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, సీనియర్ నాయకులు బబ్బూరు రాందాస్ గౌడ్, చారి , బాలరాజ్,మాధవరెడ్డి , ప్రవీణ్ చారి, హనుమంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, బబ్బురి శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, పాపోల రాజు, సుధాకర్ రెడ్డి, బావు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాలతో బాటసారులకు దాహార్తి తీరాలి



**జనగామ జిల్లా మీడియా టుడే ఏప్రిల్ 27:**
పాలకుర్తి మండల కేంద్రంలో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, హనుమండ్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో అవసరమని, చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికులు, కార్మికులు, స్థానిక ప్రజలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. సేవా భావంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు..

# ఘనంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు జన్మదిన వేడుకలు

**- రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి**


**- జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్27(మీడియా టుడే): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు జన్మదిన వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, రామచంద్రరావు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి జరుగుతోందని తెలిపారు. తెలంగాణలో బీజేపీకి ప్రజాదరణ పెరుగుతోందని, ఇటీవల ఎన్నికల్లో ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాటోత్ వెంకన్న, బలగం శ్రీధర్, నరేంద్రబాబు, భూక్య రవినాయక్, సలీం, రాకేష్, మురళి, ఎల్. రమేష్, బాలరాజు, రవీందర్, సుధాకర్, హైట్ శ్రీనివాస్, నవీన్, మహిళా నాయకురాలు సముద్రాల గాయత్రి, కవిత, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లిలో ఘనంగా బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

**మర్కుక్ ఏప్రిల్ 27 (మీడియా టుడే)**



మర్కుక్ మండలశీ ఎర్రవల్లి గ్రామంలో బీఆర్ఎస్ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామఅధ్యక్షులు గోదా ఆంజనేయులు బి ఆర్ ఎస్ జెండాను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమ సంస్థగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని సాధించి, రాష్ట్రం పురోగతి సాధించిన గులాబీ జెండా 25 వసంతాలు పూర్తిచేసుకుని 26 వసంతంలోకి అడుపెట్టిందని అయన అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందని అన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సబితా కరుణాకర్ మరియు వార్డు సభ్యులు గణేష్ , కరుణాకర్ , వసంత యాదగిరి, కూర రాజు, కుంట శ్రీను మరియు గ్రామ ముఖ్య నాయకులు కృష్ణారెడ్డి, శ్రీశైలం వెంకట్ రెడ్డి, కమ్మరి బాలరాజ్ యువకులు చింతకాయల స్వామి అజిత్ బాషా సంఘ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల భద్రత, రక్షణ సంక్షేమం పై జిల్లా అగ్రగామిగా నిలవాలి కలెక్టర్

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**

**మెదక్ (మీడియా టుడే) 27 ఏప్రిల్ 2026**
బాలల హక్కుల దర్శిని ఎగ్జిబిషన్ ని ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీబాలల హక్కుల సంరక్షణ పోస్టర్స్ ఆవిష్కరణమెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారంలో కలెక్టర్ వెల్లడి.కౌన్సిలర్స్, యూత్ వెల్ఫేర్ అందించిన స్పోర్ట్స్ కిట్స్ క్రీడాకారులకు అందజేత. బాలల భద్రత, రక్షణ సంక్షేమం పై జిల్లా అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ అన్నారు. బాలల భద్రత ఉ రక్షణ మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారం పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సంక్షేమ శాఖ, పోలీస్ ఆధ్వర్యంలో యువతకు సంరక్షణ అనంతరం మద్దతు " చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ (జజ×'ం) నుండి బయటకు వచ్చే 18 సంవత్సరాలు పై బడిన యువతకు మార్గదర్శనం, నివాసం, నైపుణ్యాభివృద్ధి మరియు జీవనోపాధి అవకాశాల కల్పనఅనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్, ఎస్పీ బాలల హక్కుల దర్శని ఎగ్జిబిషన్ ని ప్రారంభించి, అనంతరం పరిశీలించారు. బాలల సంరక్షణ భద్రతపై ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.ముందుగా బాలల హక్కుల పరిరక్షణ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ బాలల భద్రత సంరక్షణ మరియు మత్తు పదార్థాల నివారణ పై జిల్లాను అగ్రగామిగా నిలపాలని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై నిత్యం పర్యవేక్షణ కలిగి ఉండాలని, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ బాలల రక్షణకు కట్టుబడి ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం యువతపై ప్రతికూల ప్రభావం చూపుతోందని, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలను చరవాణిలకు దూరంగా పెట్టాలని , ఈ సంక్షేమ వారంలో మున్సిపాలిటీలో. వార్డులలో గ్రామాలలో ఈ కార్యక్రమం పటిష్టంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడంలో పోలీస్ యంత్రాంగం విశేష కృషి చేస్తుందని- యువత చెడు వ్యసనాలతో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు బాలికలు చిన్నారులపై ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ భద్రత అనేది మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. పురాతన కాలంలో



ఉమ్మడి కుటుంబాలలో అమ్మమ్మలు తాతయ్యలు చిన్నపిల్లలకు చేదోడుగా ఉంటూ మంచి చెడు బోధించేవారని తద్వారా సరైన అవగాహనలో క్రమశిక్షణ గల జీవన శైలిలో మేమందరం పెరిగి ఇప్పుడు మీ ముందు మాట్లాడుతున్నామన్నారు ప్రస్తుత సమాజంలో భిన్నమైన మార్పులు కనబడుతున్నాయని తల్లి తండ్రులు ఇరువురు ఉద్యోగ బాధ్యతలలో ఉండి పిల్లల సంరక్షణలో వెనుకబాటుతనం కనపడుతుందని తద్వారా వారి జీవితాలలో ఒడిదుడుకులు ఏర్పడుతున్నాయి అన్నారు తప్పనిసరిగా తల్లిదండ్రులు పిల్లల సంరక్షణ విషయంలో వారికి సమయం కేటాయించి,మంచి విషయాలు బోధించి క్రమశిక్షణగా పెంచి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం బాలల సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో కలెక్టర్, ఎస్పీ ముచ్చటించారు వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరఫున బాలల సంరక్షణ కేంద్రంలో అన్ని రకాల వసతులు కల్పించడం జరుగుతుందని మీరు మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బాలల సంరక్షణ కేంద్రంలో బాల్య వివాహం పై చిన్నారుల నృత్య ప్రదర్శనతో అవగాహన కల్పించారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రీడలపై ఆసక్తి చూపుతున్న బాలికలకు స్పోర్ట్స్ కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, ఆర్టీసీ డిఎం సురేఖ, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఏఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఎన్జీవో సునీత, సంబంధిత అంగన్వాడి, సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులోకి కాకతీయ నగర్ థీమ్ పార్క్



**రామచంద్రపురం / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 27 :**
రామచంద్రపురం డివిజన్ లోని కాకతీయ నగర్ థీమ్ పార్క్ ను సిఎంసి కమిషనర్ శ్రీజన, రామచంద్రాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ లు పర్యటించారు. ఈ సందర్భంగా పుష్ప నాగేష్ యాదవ్ సమస్యను కమిషనర్ కు వివరించారు. అనంతరం సీఎం సి కమిషనర్ శ్రీజన మాట్లాడుతూ పార్కును సీఎంసీ హ్యాండోవర్ చేసుకుందన్నారు. పార్క్ లో వాచ్మెన్, ఇతర పనులు, లైటింగ్ పనులన్ని ఇక నుంచి సీఎంసీ చూసుకుంటుందన్నారు. ప్రజలు పార్క్ ను సద్వినియోగం చేసుకోవాలని సీఎంసీ కమిషనర్ , తాజా మాజీ కార్పొరేటర్ కోరారు. సొసైటీ కార్యాలయం పైన మహిళా సమాఖ్య భవనం కావాలని మహిళలు కోరారు. మహిళా సమైక్య భవనం మంజూరుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కాకతీయ నగర్ థీమ్ పార్క్ పునఃప్రారంభం చేసిన సందర్భంగా పుష్ప నగేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సివిల్ ఇంజనీరింగ్‌లో ఆకుల విశాల్‌కు పీహెచ్‌డీ



**పటాన్ చెరువు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 27 :**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి ఆకుల విశాల్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సుస్థిర పదార్థంగా అల్ప కార్బన్ కాంక్రీటుపై ప్రయోగాత్మక పరిశోధనలు' చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అఖిలేష్ చేపూరి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిని పర్యావరణ సుస్థిరతతో సమతుల్యం చేయాల్సిన అత్యవసర అవసరాన్ని ఈ అధ్యయనం తెలియజేస్తుందన్నారు. డాక్టర్ విశాల్ పరిశోధన, కొబ్బరి చిప్ప ఆధారిత తేలికపాటి కాంక్రీట్, బాసిల్లస్ సబ్టిలిస్ ఉపయోగించి బ్యాక్టీరియాతో స్వయంగా మరమ్మతు చేసుకునే కాంక్రీటు వంటి వినూత్న పద్ధతుల ద్వారా తక్కువ కార్బన్ ఉద్గారాలు గల, మన్నికైన కాంక్రీటును అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టిందని తెలిపారు. ఈ పరిశోధన ఫలితాలు మెరుగైన బలం, మన్నిక, పగుళ్లను తట్టుకునే సామర్థ్యం, అలాగే పర్యావరణ ప్రభావం తగ్గడం వంటి అంశాలను ప్రదర్శిస్తున్నా యన్నారు. కాంక్రీట్ నిర్మాణాల దీర్ఘాయువు, సుస్థిరతను పెంపొందించడానికి పర్యావరణ అనుకూల పదార్థాలు, జీవ ఆధారిత పద్ధతుల సామర్థ్యాన్ని ఈ అధ్యయనం హైలైట్ చేస్తోందని వివరించారు. డాక్టర్ విశాల్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రమేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## త్రివర్ణ కాంతులతో వెలుగుతున్న వరదరాజపురం

**మర్కుక్ ఏప్రిల్ 27 (మీడియా టుడే)**



మర్కుక్ మండలంలోని వరదరాజపురం గ్రామ నివాసి అయిన బోల్ల శ్రీకాంత్ సహకారంతో వీధిలైట్లుత్రివర్ణ కాంతులతో వికసస్తున్నాయి . ఈ లైట్లు రాత్రి సమయంలో గ్రామానికి ప్రత్యేకమైన అందాన్ని తీసుకువచ్చాయి. ఈ లైట్ల వల్ల గ్రామ ప్రజలకు రాత్రి వేళల్లో సురక్షితంగా ప్రయాణం చేయడానికి సౌకర్యం కలుగుతోంది. అంతే కాకుండా, దేశభక్తిని ప్రతిబింబించే త్రివర్ణ రంగులతో గ్రామం మరింత ఆకర్షణీయంగా కనిపిస్తోంది. దీనికి సహకరించిన బోల్ల శ్రీకాంత్ ను గ్రామ సర్పంచ్ మాడమైన కిష్టయ్య, ఉప్పసర్పంచ్ కొంతం సరిత కిషన్ మరియు సభ్యులు గ్రామ ప్రజలు అంతని ప్రభాకర్ అంతని ఐలయ్య కొట్టాల కిషన్ గ్రామ ప్రజలుఅభినందించారు.

## తెలంగాణ ఆత్మ ప్రతీక బిఆర్ఎస్

### అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్

**అమీన్ పూర్ / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 27 :**

తెలంగాణ ప్రజల ఆత్మ ప్రతీక బీఆర్ఎస్ పార్టీ అని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని.. అమీన్ పూర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కడితో మొదలైన బి ఆర్ ఎస్ ప్రస్థానం, ఉధృతమై ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణను.. దశాబ్ది కాలంలో దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత బిఆర్ఎస్ కి దక్కిందన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల సభ్యత్వం బి ఆర్ ఎస్ కు ఉందన్నారు. అందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నిర్మాణానికి నిధులు కేటాయించండి

### జగిత్యాల డీసీసీ అధ్యక్షులు గాజెంగి. నందయ్య

**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 27**



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి జగిత్యాలలో సర్వేనెంబర్ 218 ధరూర్ క్యాంపులో కేటాయించిన ఒక ఎకరం స్థలానికి కార్యాలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందయ్య కోరారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రతి జిల్లాలో కార్యాలయం ఏర్పాటు కు ఏర్పాట్లు జరుగుతున్నాయని,స్థలం ఎంపిక కాగానే కార్యాలయం నిర్మాణానికి అవసరం అయ్యే నిధులు కేటాయించి, పార్టీ కార్యాలయం నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని, తొందరలోనే జగిత్యాలలో కార్యాలయం ఏర్పాటుకు నిధులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు గాజెంగి. నందయ్య, పీసీసీ సెక్రటరీ బండ. శంకర్,పీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ గుంటి. జగదీశ్వర్, పీసీసీ సేవాదళ్ సెక్రటరీ ముకేశ్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయానికి లక్ష (1,00,000/-) రూపాయల విరాళం అందజేసిన మాద్రి పృథ్వీరాజ్

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 27 :**

పటాన్‌చెరు నియోజకవర్గం, జెపి కాలనీ డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయ స్థిర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ శ్రీ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి నిమిత్తం తన వంతుగా పృథ్వీరాజ్ రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు. అనంతరం పృథ్వీరాజ్ మాట్లాడుతూ దేవాలయాలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కలిసి ఆలయాన్ని అభివృద్ధి పరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాంరెడ్డి , మాజీ అధ్యక్షుడు సంతోష్ నాయక్ , శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్, నరేష్, సంతోష్, కాలనీకి చెందిన నాయకులు, పెద్దలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లిలోకెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**మర్కుక్ ఏప్రిల్ 27 (మీడియా టుడే)**




మర్కుక్ మండల్ ఎర్రవల్లి గ్రామంలో ఎర్రవల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎర్రవల్లి సర్పంచ్ కవితా రామ్ మోహన్ రెడ్డి జగదేవ్ పూర్ మాజీ ప్యాక్స్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు , మాజీ ఎంపీటీసీ తుమ్మ కృష్ణ , వార్డుమెంబర్ చేవెళ్ల గణేష్ గ్రామ యువకులు కొంతం వెంకటేష్ ,బాలు మరియు క్రీడాకారులు చేన్ రాజ్ కృష్ణ పొన్నోజి శేఖర్ కొంతం స్వామి శ్రీనివాస్. వెంకటేష్. శ్రీకాంత్. కుంట స్వామి తదితరులుపాల్గొనడం జరిగింది.

# స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన జెండా

### అమీన్ పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



**అమీన్ పూర్ / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 27 :** భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ ఆలయం వద్ద అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ జెండాని ఎగురవేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని టిఆర్ఎస్ పార్టీ మలుపు తిప్పిందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు టిఆర్ఎస్ పార్టీ పని చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు, బోయిని బాలమని బాలరాజు, నవనీత జగదీశ్వర్ ,మంజుల ప్రమోద్ రెడ్డి, యూసుఫ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యూనుస్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు చౌటకురి బాలరెడ్డి, ఉపాధ్యక్షుడు నల్ల మాధవ్ రెడ్డి సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, కాటా రాజు గౌడ్, తుమ్మల ప్రభాకర్ రెడ్డి,తలారి యాదగిరి,నల్ల మాధవ్ రెడ్డి, కొండకళ్ళ శ్రీనివాస్,చంద్ర శేఖర్,లింగం గౌడ్,చౌటకురి నరసింహ రెడ్డి ,నల్ల గోవర్ధన్ రెడ్డి,తుమ్మల ప్రతాప్ రెడ్డి, ఐలాపూర్ నర్సింగ్ రావు, జ్ఞానేశ్వర్,యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండా ప్రజలకు ఓ గుండె ధైర్యం

### మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 27 :**

BRS పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ లో డివిజన్ అధ్యక్షుడు రామకృష ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పటాన్ చెరు మండల ఇంచార్జ్ మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాతికేండ్ల ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులను తట్టుకొని నిలబడిందన్నారు. పోరాటంలో నైనా పాలనలోనైనా తన పటిమను చాటిన జెండా గులాబీ జెండా అన్నారు. 14 యేండ్ల పోరాటం ప్రత్యేక తెలంగాణ కోసం మరియు 10 యేండ్ల పాలనలో సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పల్లెలో, ప్రతి పట్టణంలో రెపరెపలాడుతున్న గులాబీ జెండాను ను చూసి ప్రతి తెలంగాణ పౌరులు గర్విస్తూ రాబోవు రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్, గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ ఎంపీటీసీ కుమార్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు కిట్టు ముదిరాజ్, మోహన్, సందీప్ ముదిరాజ్, రాజ్ శర్మ ,కర్ణోల్లా రవి, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లల భద్రత, రక్షణపై అవగాహన కార్యక్రమం

### - "స్టే అవే ఫ్రమ్ డ్రగ్స్"పై పిల్లలకు అవగాహన

### పిల్లల రక్షణపై అప్రమత్తతే భద్రత - సీఐ నాగబాబు

**మణుగూరు ,ఏప్రిల్ 27(మీడియా టుడే):**



ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శివలింగాపురం చైల్డ్ హోమ్‌లో పిల్లల భద్రత ,రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్, సీడబ్ల్యూసీ, ఈగుల్ టీమ్, వైద్య ,పోలీసు శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. శ్రీధర్ మాట్లాడుతూ పిల్లలు పౌష్టికాహారం తీసుకుంటూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. "స్టే అవే ఫ్రమ్ డ్రగ్స్"పై అవగాహన కల్పిస్తూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి స్నేహితులను ఎంచుకోవాలని అన్నారు. పిల్లల భద్రతకు సంబంధించి ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని, ఒంటరిగా తిరగకుండా సమూహంగా ఉండాలని సూచించారు. సైబర్ భద్రత, అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని కూడా హెచ్చరించారు. కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంప్ నిర్వహించి పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించారు. రక్తహీనతతో బాధపడుతున్న ఒక బాలికను తదుపరి చికిత్స కోసం రిఫర్ చేశారు. ఆరోగ్య పరిరక్షణకు క్రమం తప్పకుండా పరీక్షలు అవసరమని వైద్యులు తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అధికారులు సమయపాలన పాటించాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో భద్రత, ఆరోగ్యం, శ్రేయస్సుపై అవగాహన పెరిగిందని అధికారులు తెలిపారు. అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు కలిసి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా, డీసీపీవో హరి కుమార్, సీఐ నాగబాబు, వైద్యులు డా. ఉమాదేవి, డా. పావని, సీడీపీవో జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 27**

సోమవారం హవేలీ ఘనపూర్ మండలం కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణ లక్ష్మి పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు రోహిత్ రావు 65 మంది లబ్ధిదారుల చెక్కుల పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలలో భాగంగా "కళ్యాణ లక్ష్మి" పథకం కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు హాజరై అర్హులైన పేద కుటుంబాల యువతులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అమ్మాయిల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక ఒత్తిడిని తగ్గించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం వల్ల వేలాది కుటుంబాలు లాభపడుతున్నాయని అన్నారు. అలాగే, సమాజంలో అమ్మాయిల పట్ల గౌరవం పెరగడానికి, బాల్య వివాహాలు తగ్గడానికి కూడా ఈ పథకం దోహదపడుతోందని ఎమ్మెల్యే వివరించారు. ప్రతి అర్హులైన లబ్ధిదారుడు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### డాక్టర్ సుకుమార్,శ్రీనివాస్ రెడ్డి

**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 27:**

నేపథ్యం:రాష్ట్రవ్యాప్తంగా 200 శాస్త్రవేత్తలబృందాలుఏప్రిల్ 27 నుండిమే 23 వరకు'రైతుముంగింట్లోశాస్త్రవేత్తలుకార్యక్రమం ద్వారారైతులకుసేవలుఅందిస్తారని వ్యవసాయ శాఖమంత్రితుమ్మలనాగేశ్వరరావువెల్లడించారు. ఇందులో భాగంగాప్రొఫెసర్జయశంకర్తెలంగాణరాష్ట్రవ్యవసాయవిశ్వవిద్యాలయం(రాజీూఖ ) మరియుతెలంగాణవ్యవసాయశాఖసంయుక్తఆధ్వర్యంలోసూర్యాపేటజిల్లా, హుజూర్నగర్నియోజకవర్గంలోనితెలంగాణరైతువిజ్ఞానకేంద్రంఆధ్వర్యంలోవ్యవసాయశాస్త్రవేత్తలు డాక్టర్ సుకుమార్, శ్రీనివాస రే డ్డి నేతృత్వంలో" 'రైతుముంగింట్లోశాస్త్రవేత్తలు"కార్యక్రమంగరిడేపల్లిమండలం, పొనుగోడు( గామంలో 27-04-2026 న ఘనంగాప్రారంభమైందిరసాయనఎరువుల




(ముఖ్యంగాయూరియా) మితిమీరినవాడకంవల్లనేల సారంతగ్గిపోతుందని, దీనివల్లకలిగేఅనర్థాలపై వ్యవసాయశాస్త్రవేత్తలు డాక్టర్ సుకుమార్, మరియు శ్రీనివాసరెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. రసాయన మందుల పిచికారీలో తీసుకోవాల్సినజాగ్రత్తలు, నూతనవరివంగడాలు, సేంద్రియవ్యవసాయం, పంటమార్పిడిపైశిక్షణఇచ్చారుఈ కార్యక్రమంలోగరిడేపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీ.ప్రీతంకుమార్, ఏ ఈ ఓ మనోజు నీటినిపొదుపుగావాడుకుంటూ, పంటలసాగును ప్లాను చేసుకోవాలనిసూచించారుగ్రామ సర్పంచ్కటకం రమేష్,కటకంగోపయ్యసుందరినాగేంద్రబాబుదేవిరెడ్డి,లింగయ్య,సత్యనారాయణరెడ్డితదితరరైతులుపెద్దసంఖ్యలోపాల్గొన్నారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**-గో ఆహ్వాన్ అభియాన్ సమస్త - తహసీల్దార్‌కు వినతి.**



**మణుగూరు ,ఏప్రిల్ 27(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో గో ఆహ్వాన్ అభియాన్ సమితి ఆధ్వర్యంలో గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు లింగంపల్లి రమేష్, కట్ల నరేష్ మాట్లాడుతూ, గోవు మన జీవన విధానంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని తెలిపారు. వ్యవసాయానికి, పర్యావరణానికి గోవు అనేక విధాలుగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గోమూత్రం, గోమయం ఉపయోగాలు గ్రామీణ జీవనంలో కీలకమని వివరించారు. గోవును రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, గోమాతకు భారతీయ సంస్కృతిలో ఉన్న ప్రాధాన్యతను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గో ఆహ్వాన్ అభియాన్ సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- మందమర్రి సీఐ పర్స రమేష్**

**మంద మర్రి లోని ఐటీఐ కళాశాలలో**

**బాలల భద్రత, మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన**



**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 27, 2026:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా స్థానిక కళాశాలలో "బాలల భద్రత – మాదకద్రవ్యాల నిర్మూలన" అంశంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) పర్స రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.?ఈ సందర్భంగా సీఐ గారు మాట్లాడుతూ, నేటి యువత దేశ భవిష్యత్తు అని, అటువంటి వారు మాదకద్రవ్యాల వంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించడమే కాకుండా, చట్టపరమైన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వేధింపులు లేదా అసాంఘిక కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్యాల రవాణా, వినియోగం వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య సమస్యలపై వివరించారు.ఆపద సమయంలో డయల్ 100 లేదా స్థానిక పోలీసుల సాయం ఎలా పొందాలో వివరించారు.?ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై నరేష్, కాసిపేట ఎస్సై ఆంజనేయులు లతో పాటు కళాశాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో సిసి రోడ్లకు శంకుస్థాపన



**మీడియా టుడే మధిర:**
గ్రామాలలో అంతర్గత రోడ్లను సిసి రోడ్లుగా నిర్మాణాలు వేగవంతంగా రూపుదిద్దుకుంటున్నాయని ఏఎంసీచైర్మన్ బండారు నరసింహారావు పేర్కొన్నారు. మధిర మండలం వంగవీడు గ్రామంలో ఎంపీ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు కు సోమవారం స్థానిక సర్పంచి సిద్దిపోగు ప్రసాద్తో కలిసి చైర్మన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లోనీ మట్టి రోడ్లన్నిటిని సిసి రోడ్లుగా చేయటమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క గ్రామానికి ఎంపీ నిధుల ద్వారా సిసి రోడ్ల మంజూరు చేయించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచే దిశగా అడుగులు వేస్తున్నట్లు బండారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ వైద్యులు కోట రాంబాబు, ఉపసర్పంచి పలగాని రాణి, మురళి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మర్లపాడు సొసైటీ మాజీ అధ్యక్షుడు కటికల సీతారామరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఐలూరు జనార్దన్ రెడ్డి,వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, దుంప వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచి బండి వెంకటేశ్వర్లు, కపిలవాయి సత్యనారాయణ రాజు,గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు పలువురు పాల్గొన్నారు

# వెల్దుర్తిలో గో సంరక్షణ సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**- తహసీల్దార్‌కు వినతి**



**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 27**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గో సంరక్షణ సమితి ఆధ్వర్యంలో గోమాత రక్షణ కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక విఠలేశ్వర స్వామి దేవాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గోమాత సంరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో గోవుల పరిరక్షణకు ప్రజలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం ఇంచార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. గోమాతను దేశమాతగా గుర్తించాలి గోవధను పూర్తిగా నిషేధించాలిగోవులను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోతూఫ్రాన్ ధర్మజాగరణ ప్రముఖ్ టైలర్ పోచయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు నవీన్, వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్, యశోదరావుపేట సర్పంచ్ మల్లేష్, శేఖర్ గౌడ్, యుగంధర్, పిచ్చిగారి గోనేష్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**- జిల్లా కలెక్టర్ అంకిత్ - తప్పుడు ప్రచారాలపై కఠిన చర్యలు.**

**ఇంధన సరఫరాపై సమీక్ష... బంకులపై పర్యవేక్షణ పెంచాలని కలెక్టర్ అంకిత్ ఆదేశాలు.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్27(మీడియా టుడే):**
జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా పరిస్థితులపై జిల్లా కలెక్టర్ అంకిత్ టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులు, రీజినల్ మరియు ఏరియా మేనేజర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంధన సరఫరాలో ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో అపోహల కారణంగా గందరగోళం ఏర్పడుతోందని, ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. ముందస్తు కొనుగోళ్లు చేయకుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలు సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో వరి కోత యంత్రాలు, రవాణా లారీలు, వ్యవసాయ యంత్రాలకు ఇంధన సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పెట్రోల్ బంక్‌పై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని, తహసీల్దారులు రికార్డులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు.ఇండెంట్ బుకింగ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, అవసరమైన చోట ముందస్తు బుకింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో అక్రమ కొనుగోళ్లు, రవాణాను అరికట్టేందుకు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.సోషల్ మీడియా ద్వారా ఇంధన కొరతపై తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రిటైల్ అవుట్‌లెట్ల వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, అధిక మొత్తంలో డీజిల్ నిల్వచేసి బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల స్టాక్ వివరాలను సమగ్ర నివేదికగా సమర్పించాలని పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్‌ను ఆదేశించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో బందోబస్తు కట్టుదిట్టం చేసి అక్రమ రవాణాను అరికట్టనున్నట్లు తెలిపారు. బ్లాక్ మార్కెటింగ్‌పై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం

**పేదలకు ఉచిత వైద్య సేవలు అభినందనీయం..**

**మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి**



**కోదాడ, ఏప్రిల్ 27 (మీడియా టుడే)–:**
పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని 34వ వార్డులో స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు సహకారంతో కుర్రి సీతారాములు జ్ఞాపకార్థం ఆయన, 10 వ వర్ధంతి సందర్భంగా యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో దాదాపు 400 మందికి అన్ని రకాల వ్యాధులతో పాటు షుగర్, బీపీ, ఈసీజీ, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. లయన్స్ కంటి ఆసుపత్రి వారిచే కంటి పరీక్షలు చేసి మందులు అందించడంతోపాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. సామాజిక సేవలో స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర,పాండు లు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల తో పాటు వైద్యులను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కౌన్సిలర్లు నాగేశ్వరరావు, వంగూరి గోపి, తోట శ్రీను, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, గుండె పంగు రమేష్, కాంపాటి పుల్లయ్య, ఏర్పుల తిరుప్, శ్రావణ్, కుర్రి నాగరాజు, కుర్రి శ్రీను, కుర్రి వెంకమ్మ,కుడుముల శ్రీను, వంశీ, హేమావతి, చిట్టిప్రోలు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

**ఎమ్మార్వోకు బీజేపీ వినతి**

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 27**
భారతీయ జనతా పార్టీ నాయకులు గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎమ్మార్వో రజిని కుమారీ కు వినతి పత్రం సమర్పించారు. ఎమ్మార్వో ద్వారా ద్రౌపది ముర్ము , నరేంద్ర మోడీ మరియు గవర్నర్‌కు వినతి పత్రాలు పంపినట్లు వారు తెలిపారు.రామాయంపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ, హిందువులు పరమపవిత్రంగా భావించే గోమాతపై ఇటీవలి కాలంలో దాడులు పెరిగాయని, ఆవులు అంతరించిపోయే ప్రమాదం నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆవు పాలు, పెరుగు, పేడ వంటి ఉత్పత్తులు ఆరోగ్యానికి, ఆధ్యాత్మికంగా కూడా ఎంతో ప్రాధాన్యం కలిగివున్నాయని పేర్కొన్నారు. గోమాతను దేవతగా పూజించే హిందువుల మనోభావాలను రక్షించాలంటే ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాల్సిందేనని డిమాండ్ చేశారు.అలాగే, ఆవులను వధించే ఘటనలు బాధాకరమని, గోమాతను జాతీయ జంతువుగా ప్రకటిస్తే ఇటువంటి



వధశాలలను వెంటనే మూసివేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం పట్టణ బీజేపీ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య, యాదగిరి, రాంపూర్ గ్రామ సర్పంచ్ పోన్నబోయిన ప్రవీణ్ కుమార్, ఓబీసీ స్టేట్ సభ్యుడు చింతల శేఖర్, కటిక కార్తీక్, బాసం అనిల్ కుమార్, ఈప్ప రవీందర్, డాక్టర్ బాలరాజ్, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన మందమర్రి పట్టణ బిజెపి నాయకులు

**మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 27, 2026:**
మందమర్రి పట్టణం లోని 18 వ వార్డు గాంధీనగర్ – ఒర్రెగడ్డ లో నెలకొన సమస్యల పైన మందమర్రి పట్టణ బిజెపి అధ్యక్షులు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు. ప్రధానమైన సమస్య కృష్ణ గార్డెన్స్ నుంచి ఒర్రెగడ్డ వరకు సీసీ రోడ్ నిర్మించాలి అన్ని అలాగే వార్డు వీధిలలో నూతన రోడ్ లు వేయాలి అన్ని. వారం లో రెండు సార్లు కాలువలను శుభ్రపరచాలి అని. పిచ్చి మొక్కల వలన పాముల ఇబ్బంది ఉంది అన్ని వెంటనే వాటిని తొలగించాలి




అన్ని చెప్పారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దీక్షితులు, మల్యాల రాజమల్లు, పట్టణ ప్రధాన కార్యదర్శులు రంగు శ్రీనివాస్, శనిగరపు శ్రీనివాస్. పట్టణ ఉపాధ్యక్షులు రాములు, కార్యదర్శి సత్యం , మహేష్ శ్యామ్ సుందర్ పాల్గొన్నారు

## మరణించిన ఏఆర్ఎస్సై కుటుంబానికి చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్27(మీడియా టుడే):** జిల్లా ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వరస్తూ గుండెపోటుతో ఇటీవల మరణించిన ఏఆర్ఎస్సై ప్రకాశరావు కుటుంబానికి సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.మరణించిన పోలీసుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.ప్రభుత్వం తరఫున మరణించిన పోలీసు అధికారుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,జిల్లా కార్యాలయ ఏవో మంజ్యా నాయక్, సూపరింటెండెంట్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

### మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 27, 2026:**
పిల్లలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆఫ్టర్ కేర్ కార్యక్రమానికి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బాలల భద్రత, రక్షణ వారాన్ని మే 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు పైన సోమవారం రోజున చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్ లో ఉన్న పిల్లలకు అవసరమైన ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, కుల దృవీకరణ, బ్యాంక్ ఖాతా, జనన ధ్రువీకరణ, ఇతర పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన దివాకర్ టి ఎస్ ను కలెక్టరేట్ లో టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శు భాకాంక్షలు తెలియ జేశారు. జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి గోపాల్ రావు, వినాయక రావు, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 27**
సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సుదూర ప్రాంతాల నుండి వచ్చి ప్రజలు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, పరిష్కారంలో జాప్యం వహించొద్దని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతగా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ రోజు జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి 80 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లింగ సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన అవసరం

### ర్యాలీ గ్రామంలో 'షీ టీమ్స్' ఆధ్వర్యంలో మహిళలు,పిల్లల భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 27 2026:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా,99 రోజుల ప్రత్యేక కార్యాచరణను పురస్కరించుకొని సోమవారం ర్యాలీ గ్రామంలో మహిళలు, పిల్లల భద్రత,లింగ సమానత్వం,బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించారు. కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇంచార్జ్ ఎస్.ఐ. ఉషారాణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించడంతో పాటు, పిల్లల భద్రతకు సంబంధించి పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.పని ప్రదేశాల్లో గానీ, బహిరంగ ప్రదేశాల్లో గానీ మహిళలు వేధింపులకు గురైతే వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 6303923700 కు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని, బాధితులు ఎలాంటి భయం లేకుండా ముందుకు రావాలని ఎస్.ఐ.ఉషారాణి హామీ ఇచ్చారు.స్మార్ట్ ఫోన్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఆన్లైన్ మోసాలకు గురైనప్పుడు సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు.సమాజ అభివృద్ధికి లింగ సమానత్వం కీలకమైన అంశమని పేర్కొన్నారు. మహిళలు, పురుషులు సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బాలికలకు విద్య, ఆరోగ్యం,భద్రత కల్పించడం ద్వారా సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు.బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు.ఇవి ఆరోగ్య సమస్యలు, విద్యలో అంతరాయం,ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తాయని చెప్పారు.చట్టపరంగా బాల్య వివాహాలు నిషేధించబడినవని తెలిపారు.కాబట్టి 18 సంవత్సరాల లోపు బాలికల వివాహాలు జరగకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బాల్య వివాహాలపై సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా హెల్ప్‌లైన్ నంబర్ 1098 కు సమాచారం అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది కానిస్టేబుల్ శ్రవణ్ ,మహిళా కానిస్టేబుల్ శ్రీలత ,ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమ్మాయి పల్లి గ్రామంలో త్రాగునీటి కోసం బోరు మోటార్ల పైప్ లైన్ మరమ్మతులు

### గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్

### ఉప సర్పంచ్ ఆరెపలి మాధవి మాధవ రెడ్డి - గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 27**
చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో గత 3సం వత్సరాలనుండి నిరూపయోగంగా ఉన్న బోరు మోటార్ల పైప్ లైన్ చేయించి తద్వారా వాటర్ ట్యాంక్ కు నీరు ఎక్కించి, పైప్ లైన్ నల్లాల ద్వారా ప్రతి ఇంటికి మంచి నీరు అందేలా చర్యలు తీసుకున్న గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్. వేసవికాలం వేళ గ్రామంలో నీటి కొరత ఉండ కూడదని ఈ సమస్యను స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలియజేయడంతో మంత్రి తక్షణమే సానుకూలంగా స్పందించి అధికారులకు తక్షణ మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అమ్మాయిపల్లి గ్రామానికి అధికారులు వచ్చి నీటి వసతులను పరిశీలించి పైప్ లైన్ మార్గం అవసరమని వివరించడంతో ఈ నిర్ణయం తీసుకొని పైప్ లైన్ పనులు ప్రారంభించడం జరిగింది. గ్రామం లో కొంత మంది గ్రామ మహిళా సర్పంచు, మహిళా ఉపసర్పంచ్ అనే కనికరం లేకుండా అభివృద్ధికి అడ్డుపడుతూ, గ్రామంలోని కొన్ని దుష్టశక్తుల ఆగడాలకు, అడ్డుకట్ట వేస్తూ, గ్రామ అభివృద్ధి తమ దేయమని ముందుకు వెళుతున్న గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాన్ని, గ్రామ అభివృద్ధిని చక్క దిద్దుతున్న గ్రామ మహిళ సర్పంచ్, ఉప సర్పంచ్ కు గ్రామ ప్రజలు దీవిస్తూ, ఆశీర్వదిస్తూ, గ్రామంలోని ఎన్ని అడ్డంకులు వచ్చిన ఎదుర్కొంటూ ఈ 5 సంవత్సరాలు గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు.గ్రామ ప్రజలు అభినందించారు. గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ కు, మా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్, ఉప సర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవ రెడ్డి, వార్డు సభ్యులు మహేశ్వరమ్మ సత్యారెడ్డి, పెద్దిరెడ్డి, నాని, సుకుమార్, శివ చారి, శ్యాం ప్రసాద్, మహేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, గ్రామ పెద్ద మనుషులు, గ్రామ ప్రజలు, యువకులు మరియు తదితరులు అధిక సంఖ్యలో ఈ మరమ్మతుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చిన్నంబావి మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 27**
తెలంగాణ రాష్ట్ర సమితి రాజకీయ పార్టీ స్థాపించి నేటికీ 25 సంవత్సరలు పూర్తి చేసుకొని 26 సంవత్సరాలలోకి అడుగుపెడుతున్న సందర్భంగా చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో హోరెత్తిన నినాదాలతో జై తెలంగాణ, జై జై తెలంగాణ అనే నినాదాలు తో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి (ప్రస్తుతం భారత్ రాష్ట్ర సమితి ) ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఏటా ఏప్రిల్ 27న జరుపుకుంటారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంతో 2001 ఏప్రిల్ 27న ఈ పార్టీని స్థాపించారు. 2026 ఏప్రిల్ 27 నాటికి ఈ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకుని 26వ వసంతంలోకి అడుగుపెట్టింది. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఒక ఘన విజయంతో తెలంగాణ ప్రజల ముందుకు వస్తుందని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచి పరిపాలన చేస్తుందని ప్రజలు గ్రహించారని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, చిన్న మారు సర్పంచ్ మద్దూరి శంకర్, చెల్లెపాడు సర్పంచ్ నరసింహ, అయ్యవారిపల్లి శేఖర్, దేగ శేఖర్ యాదవ్, ఆనంద్ యాదవ్, మహేశ్వర్ రెడ్డి, వడ్డేమాన్ రామకృష్ణ, చిన్నంబావిఉప సర్పంచ్ బిచ్చన్న, సంకటి మద్దిలేటి, సంపంగి మద్దిలేటి, మాజీ ఉప సర్పంచ్ తగరం కురుమయ్య, ఆటో కురుమయ్య, గూడెపు శివారెడ్డి, సుధాకర్ రెడ్డి, గంగేశ్వర్ గౌడ్, జయ గౌడ్, వెంకట్రామారెడ్డి, పెద్దదగడ శెట్టి, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గోవధ నిషేధ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

### అమీన్ పూర్, రామచంద్రాపురం తాసిల్దార్లకు వినతి పత్రాలు అందజేసిన ఈర్ల రాజు ముదిరాజ్

**అమీన్ పూర్ / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 27 :**
ప్రభుత్వం గోవధ నిషేధ చట్టాన్ని పక్కాగా అమలు చేసి, గోశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, హైందవ సమాజం తల్లిగా భావించే గోమాతకు ప్రత్యేక గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం గోమాత గౌరవ దినోత్సవం సందర్భంగా గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్ పిలుపు మేరకు బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ఆధ్వర్యంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి పేరిట ప్రత్యేక పూజలు చేశారు. అమీన్‌పూర్ తహసిల్దార్ వెంకటేష్, రామచంద్రాపురం తాసిల్దార్ సరస్వతి లకు గోమాతలతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో గోమాత ను రక్షించేందుకు గోవధ నిషేధం చట్టం ఉన్నప్పటికీ ఎక్కడ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం నిర్బంధంగా గోవధ నిషేధం చట్టాన్ని అమలు చేయాలన్నారు. అంతేకాకుండా గోమాతకు ప్రత్యేక గౌరవాన్ని కల్పించాలన్నారు. దేశమంతటా గో సేవ సక్రమంగా, సమానంగా, జరిగేలా చూడాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఆవు పేడ, గోమూత్రం ప్రాముఖ్యతను వ్యవసాయ, ఇతర ఉపయోగాలలో పెరిగేలా పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయంలో రసాయన ఎరువులు నిరోధిస్తూ గో ఆధారిత వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. అన్ని రాష్ట్రాల్లో గోశాలలకి




ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గోవుల కోసం ప్రభుత్వం పశుగ్రాసాలను పెంచాలన్నారు. ప్రతి గ్రామంలో గోశాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గో హత్యలకు పాల్పడే వారికి, గోవుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారికి జీవిత ఖైదు వంటి కఠినమైన శిక్షలను అమలు చేయాలన్నారు. గోశాలలకు స్థానిక పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ప్రధాన కార్యదర్శి విఠల్, గోశాల రాజస్థానీ గేర్ మండలి సభ్యులు దీపక్, పరమేశ్వర్, బచనారాం, ఓం ప్రకాష్, రాకేష్, లక్ష్మణ్, చేతన్, కైలాస్ మీనా, ముఖేష్ పూరి, గోకుల్ సింగ్, రామావుతార్, శుక్లాలాల్ తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27,మీడియా టుడే.**

ఖానాపూర్ మండలం రంగాపురం గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు బంధారపు శ్రీనివాస్ గౌడ్ స్థానిక కోదండరామాలయం సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలు జెండా వందనం చేసి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో మరియు అభివృద్ధిలో బీఆర్ఎస్ పార్టీ పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర పురోగతికి పార్టీ కృషి కొనసాగుతుందని, బంగారు తెలంగాణ లక్ష్య సాధనలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.జెండా ఆవిష్కరణ అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బంధారపు సుమలత, కొయ్యేడి శ్రీను, మాజీ సర్పంచులు తక్కలపల్లి బాబురావు, కందిక నరేష్, గాడుదల రామదూడయ్య, మీరాల సోమయ్య, దేగల సుగుణ-సదయ్య, గండమల బాబు-యశోద, కడారి నర్సయ్య-నీలమ్మ, గాడుదల ఐలయ్య, కునమాల కట్ట స్వామి, కడారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 27**

వెల్దుర్తి మండలం కుకునూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కోసం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. నూతన గృహప్రవేశం చేసుకున్న లబ్ధిదారులను అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట ప్రజలను మోసం చేశారని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తూ నిరుపేదలకు సొంత ఇల్లు నిర్మిస్తున్నామని తెలిపారు. నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ప్రభుత్వ పథకాలను చూసి ఓర్చుకోలేక ప్రోటోకాల్ పేరుతో ప్రభుత్వ కార్యక్రమాల్లో గొడవలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వెల్దుర్తి మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి,రాష్ట్ర కిషోర్మాన్ కార్యదర్శి తలారి మల్లేష్, తలారి మల్లేష్,సన్ను వెంకటరెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి, మాజీ సొసైటీ సీఈవో సిద్ధిరాములు జిల్లా మహిళా మండల అధ్యక్షురాలు ముత్త బాయ్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి పాల్గొన్నవారు.

## అనుమానాస్పదంగా కరెంటు షాక్ తో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**- కంచలేని ట్రాన్స్ఫార్మర్ - పట్టించుకోని అధికారులు**



**మహబూబ్‌నగర్. ఏప్రిల్27 (మీడియా టుడే):-**

మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాభాద్ మండల పరిధిలోని అన్నారెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ శేఖర్ రెడ్డి తరపున వివరాల ప్రకారం. సోమవారం మధ్యాహ్నం అందాజ 12 గంటల సమయంలో మహమ్మదాబాద్ మండల పరిధిలో అన్నారెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే దారిలో గుర్తుతెలియని వ్యక్తి వయస్సు దాదాపు 35 నుండి 40 సంవత్సరాలు గల మగ వ్యక్తి రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వైర్లు పట్టుకొని తనంతట తాను ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేసిన్నాట్లు ఎస్ఐ తెలిపారు. కరెంటు షాక్‌కు తన ఒళ్లంతా కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందారు. వ్యక్తి గులాబీ రంగు చొక్కా మరియు మునువురంగు జీన్స్ ప్యాంట్ ధరించినాడు. ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రమాదకరమైన ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఉన్నట్లయితే ప్రమాదానికి తావు లేకుండా ఉండేదని స్థానిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.



## మండల వ్యాప్తంగాఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మునగాల, ఏప్రిల్ 27 (మీడియా టుడే)-:** భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని సోమవారం మండల వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు, మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తమ యొక్క పార్టీ జెండాను ఆవిష్కరించి, కేకులు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసుకుని ఆవిర్భావ దినోత్సవ వేడుక సంబరాల్ని నిర్వహించారు,ఈ సందర్భంగా మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మొదటగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం గణపవరం ఫ్లైఓవర్ బ్రిడ్జి సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షుడు తొగర రమేష్ ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు స్వీట్లు పంపిణీ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈసందర్భంగా నిర్వహించిన సభలో పార్టీ సీనియర్ నాయకులు సుకరి అజయ్ కుమార్ మాట్లాడుతూ,2001 లోకెసిఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాడు ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ ,14 సంవత్సరాల పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంతెలంగాణ రాష్ట్రచరిత్రలోనిలిచిపోతుందన్నారు,శాంతియుత మార్గంలో పోరాటం నిర్వహించి, తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన తర్వాత రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్ సారధ్యంలో పదేళ్లపాటు రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించిన ఘనత టిఆర్ఎస్ పార్టీ సొంతమన్నారు, తదనంతర పరిణామాలతో దేశవ్యాప్తంగా గులాబీ జెండా ఎగరవేయాలని తెలంగాణ రాష్ట్ర సమితిటిఆర్ఎస్పార్టీ కాస్త భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ గా ఆవిర్భవించిందని ఆయన తెలిపారు, 2023లో జరిగిన ఎన్నికల్లో కేవలం ఒకటిన్నర శాతం ఓట్లతో అధికారానికి దూరమైనప్పటికీ, గత రెండున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలనపై ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తు బిఆర్ఎస్ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్లుకందిబండసత్యనారాయణొగరు సీతారాములు, రామ్ రెడ్డి, పార్టీ పట్టణఅధ్యక్షుడు ఉడుంకృష్ణ,ఎల్ పి రామయ్య, వేట శివాజీ, కోళ్ల ఉపేందర్, గడ్డం లింగయ్య, జానీ, లక్ష్మయ్య, రామకృష్ణ, నవీన్ రెడ్డి, నాగబాబు, రచ్చ శ్రీను, గడ్డం విజయ్, సైదా, గంధం మహేష్, రాజేష్, రోడ్డు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో బీఆర్ఎస్ ధిక్కార గర్జన

**ఉద్యమ శక్తుల ఐక్యతకు జెండా ఎగురవేత - ఉద్యమకారులకు ఘన సత్కారం**

**కేసీఆర్ మార్గంలోనే తెలంగాణ అభివృద్ధి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, ఏప్రిల్ 27 (మీడియా టుడే ప్రతినిధి):**

బారాస (బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాచారం ప్రధాన రహదారిపై ఉదయ్ కుమార్ సినీ ప్రదర్శనశాల వద్ద జెండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజన్ శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న సుమారు పదిమంది ఉద్యమకారులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో జరిగిన రాజీలేని పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని పేర్కొన్నారు. ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే తమలాంటి వారికి ప్రజాప్రతినిధులుగా సేవ చేసే అవకాశం వచ్చిందని తెలిపారు.స్థానిక కార్పొరేటర్ శాంతి, సాయిజన్ శేఖర్ సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బారాస పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మేడల మల్లికార్జున గౌడ్, వేముల మారయ్య, మేకల ముత్యం రెడ్డి, దేవులపల్లి యాదగిరి, మంగోలి



శివ, రెబల్ రాజ్, తిప్పర్తి రాజబాబు, గుండు రమేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, జంగం అశోక్, గౌడెల్లి రామకృష్ణ, బొడ్డు శివ తదితరులు హాజరయ్యారు.

## భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం ఖానాపురంలో ఘనంగా నిర్వహణ



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27,మీడియా టుడే.**

ఖానాపురం మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో, పార్టీ శ్రేణుల భారీ పాల్గొనికతో ఉత్సాహభరితంగా జరిగింది.కార్యక్రమంలో భాగంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, రాష్ట్ర అభివృద్ధిలో పార్టీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే రాజకీయ శక్తిగా బీఆర్ఎస్ కొనసాగుతోందని తెలిపారు.ఈ వేడుకల్లో సర్పంచులు బానోత్ వీరన్న, బాధరబోయిన నరేష్, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, అలాగే పార్టీ నాయకులు వల్లెపు శ్రీనివాస్, గూగులోతు బాలు నాయక్, భదావత్ బాలకిషన్, అజహర్, బోడ పూలు నాయక్, బొప్పిడి పూర్ణచంద్రరావు, డెంకల వెంకటేశ్వర్లు, భూక్య వెంకన్న, బానోత్ శ్రీనివాస్, గంగాపురం రాజు, వడ్డే రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, కామిశెట్టి లక్ష్మి, ఈలపొంగు కొమురమ్మ, భూక్య స్రవంతి, గుండ్లపల్లి మంజులతో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వీయ గణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్27(మీడియా టుడే):**

జిల్లాలో జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన (రావశ్రీట జుఅబఎవతీఫఅశీఅ) ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుంచి డిజిటల్ జనగణన నమోదు కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో, సోమవారంకలెక్టర్ అంకిత్ స్వయంగా స్వీయ గణన విధానంలో తన కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆన్లైన్ ద్వారా స్వయంగా వివరాలను నమోదు చేసుకోవడం వల్ల ప్రజల సమయం ఆదా కావడంతో పాటు ఖచ్చితమైన సమాచారం నమోదు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ముందుగానే తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మే 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, ఆ సమయంలో ఇప్పటికే స్వీయ గణన పూర్తి చేసిన వారు నమోదు సమయంలో పొందిన యూనిక్ ఐడీ నంబర్‌ను తెలియజేయాలని అన్నారు.స్వీయ గణన చేసిన ప్రతి ఒక్కరు తమకు వచ్చిన ఐడీ నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, తద్వారా ధృవీకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండవచ్చని తెలిపారు. జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైందని పేర్కొంటూ, జిల్లా ప్రజలు బాధ్యతతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అంకిత్ కోరారు.జనాభా లెక్కల స్వీయ గణనలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సరైన సమాచారాన్ని అందించడంలో సహకరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు.

## రంగాపురంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27,మీడియా టుడే.**

ఖానాపూర్ మండలం రంగాపురం గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు బంధారపు శ్రీనివాస్ గౌడ్ స్థానిక కోదండరామాలయం సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలు జెండా వందనం చేసి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో మరియు అభివృద్ధిలో



బీఆర్ఎస్ పార్టీ పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర పురోగతికి పార్టీ కృషి కొనసాగుతుందని, బంగారు తెలంగాణ లక్ష్య సాధనలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.జెండా ఆవిష్కరణ అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బంధారపు సుమలత, కొయ్యేడి శ్రీను, మాజీ సర్పంచులు తక్కలపల్లి బాబురావు, కందిక నరేష్, గాడుదల రామదూడయ్య, మీరాల సోమయ్య, దేగల సుగుణ-సదయ్య, గండమల బాబు-యశోద, కడారి నర్సయ్య-నీలమ్మ, గాడుదల ఐలయ్య, కునమాల కట్ట స్వామి, కడారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# షీట్ బెల్టు పెట్టుకొని ప్రమాదం నుంచి బయటపడిన కారు డ్రైవర్ కు సన్మానం



**మునగాల ఏప్రిల్ 27 (మీడియా టుడే)–:**
మునగాల మండలం మొద్దుల చెరువు స్టేజి సమీపంలో హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఐదుగురికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఏలూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు మార్గమధ్యలోని మునగాల మండలం మొద్దుల చెరువు స్టేజి సమీపంలోకి రాగానే ముందుగా కుడివైపు భాగంలో వెళుతున్న లారీ ఒక్కసారిగా ఎడమవైపు రావడంతో కారును కంట్రోల్ చేసే క్రమంలో కారు నడుపుతున్న వ్యక్తి ఒక్కసారిగా ఎడమవైపుకు వెళ్లి పక్కనే ఉన్న డివైడర్ కు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. అట్టి కారు ముందు సీట్లో కూర్చున్న ఓనర్ కం డ్రైవర్ తోపాటు ఓ మహిళ సీట్ బెల్ట్ పెట్టుకోవడంతో ప్రమాద సమయంలో బెలూన్స్ ఓపెన్ కావడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు కారు వెనుక భాగంలో కూర్చున్న ఇద్దరు పిల్లలు మరో వృద్ధురాలు కూడా ఎటువంటి గాయాలు కాకుండానే ప్రమాదం నుంచి బయటపడ్డారు. కారు డివైడర్ ను ఢీకొట్టగానే పెద్ద పొగలు రావడంతో అక్కడే ఉన్న సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు తో పాటు స్థానికులు వెంటనే అక్కడ చేరుకొని కారులో ఇరుక్కుని ఉన్న వారిని బయటికి తీశారు. అనంతరం షీట్ బెద్లు ధరించి తన కుటుంబాన్ని కాపాడుకున్న ఓనర్ను సోషల్ వర్కర్ సైదులతోపాటు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్స్ రామారావు, లక్ష్మణ్, చంద్రశేఖర్ లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాలు, రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు వానదారులు అంతగా పట్టించుకోవడంలేదని చెప్పారు. ఈ ప్రమాదంలో సీటు బెల్టు ధరించుకోవడం వల్ల ఐదుగురు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని దీనిని స్ఫూర్తిగా తీసుకొని వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ తో పాటు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని కోరారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కావేరి పాల్గొన్నారు.

# వేసవి తీవ్రతలో ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు

**- వడదెబ్బ నివారణ, తాగునీటి సదుపాయాలు**

**- హెచ్‌పీవీ టీకాపై అవగాహన పెంచాలి - కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్27(మీడియా టుడే):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ, తాగునీటి అందుబాటు, వడదెబ్బ నివారణ, హెచ్‌పీవీ టీకాపై అవగాహన అంశాలపై సమీక్షించారు.జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారులు, బస్ స్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి చల్లటి తాగునీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వడదెబ్బ బాధితులకు ఉపశమనం కలిగించేలా కూలింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పనిస్థలాల్లో కార్మికులకు నీడ కల్పించేందుకు షామియానాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.అంగన్వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్ల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు నిల్వ ఉంచి అవసరమైన వారికి అందించాలన్నారు. గ్రామ స్థాయిలో వేసవి జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు తాగునీరు ఎక్కువగా తీసుకోవడం, మధ్యాహ్న వేళల్లో బయట తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేసి డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, నిల్వ




నీటి తొలగింపు చేపట్టాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటూ జూన్‌ను యాంటీ మలేరియా మాసంగా, జూలైను యాంటీ డెంగ్యూ మాసంగా నిర్వహించాలని ఆదేశించారు.బాలికల ఆరోగ్య రక్షణలో భాగంగా హెచ్‌పీవీ టీకాపై అపోహలు తొలగించి అవగాహన పెంచాలని సూచించారు. గర్భాశయ క్యాన్సర్ నివారణలో ఈ టీకా కీలకమని, 14 ఏళ్ల లోపు బాలికలకు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందుబాటులో ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు తప్పనిసరిగా టీకా వేయించుకోవాలని కలెక్టర్ అంకిత్ విజ్ఞప్తి చేశారు.

# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి కలెక్టర్ ప్రతి మా సింగ్




**మెదక్ (మీడియా టుడే) ఏప్రిల్ 27**
మే 03 న జరగనున్న యూజీసీ–నీట్ పరీక్షకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు ఆదేశించారు.(ఖ+జ–చీజుజు) పరీక్షకు సంబంధించి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ నగేష్ రెవిన్యూ, పోలీస్, మెడికల్ అండ్ హెల్త్ టీజీ ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ, ట్రాన్స్పోర్ట్, ఇంటర్మీడియట్ ,పోస్టల్, ఆర్డిఓ విద్యా, వైద్య శాఖ అధికారులు, పలువురు ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 03వ తేదీ మధ్యాహ్నం ,02.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు, నిరంతర విద్యుత్, శానిటేషన్, తరగతి గదుల శుభ్రత, బెంచీలు, బస్ సదుపాయం వంటి మౌలిక సదుపాయాలన్నీ ఈ నెల 30వ తేదీ లోపు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నీట్ కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ హుస్సేన్ ఇతర అధికారులు, ప్రిన్సిపల్స్ హాజరయ్యారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

**- కలెక్టర్ అంకిత్ - నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్27(మీడియా టుడే):**
జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేలా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్డీవోతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేస్తూ అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత గడువులో పరిష్కారం అందేలా చూడాలని, పెండింగ్ లేకుండా చర్యలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. భూమి మార్పిడి, ఉపాధి కల్పన, అటవీ భూమి సమస్య, గృహ మంజూరు, వితంతు పెన్షన్ వంటి అంశాలపై వచ్చిన వినతులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ యోధులకు నాచారంలో ఘన సన్మానం



**ఉప్పల్, ఏప్రిల్ 27 (మీడియా టుడే ప్రతినిధి):**
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ పాల్గొన్నారు.నాచారంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ఉద్యమకారులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు.పాల్గొన్నవారు:మేడల మల్లికార్జున గౌడ్, వేముల మారయ్య, మేకల ముత్యం రెడ్డి, దేవులపల్లి యాదగిరి, మంగోలి శివ, రెబల్ రాజ్, తిప్పర్తి రాజబాబు, గుండు రమేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, జంగం అశోక్, గౌడెల్లి రామకృష్ణ, బొడ్డు శివ తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్‌లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక

**బిఆర్ఎస్ నాయకుడు గంధం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం**



**ఉప్పల్, ఏప్రిల్ 27 (మీడియా టుడే ప్రతినిధి)**
రామంతాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పసుల ప్రభాకర్ రెడ్డి, పాల్వాయి మధుసూదన్ రెడ్డి, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, కేఎన్ చారి, శంకర్ అన్న, తుట్ నరసింహ, శ్రీకాంత్ గౌడ్, మనీష్, గోల్డ్ శివ, మోహన్ బాబు, మల్లికార్జున్, కిట్టు, ఆపిల్ శ్రీను, అలె రమేష్, మందపాటి శ్రీనివాస్, చేగురి శ్రీనివాస్, మహేందర్, సాగర్, రామచంద్ర చారి, వెంకటేష్ చారి, గోపి చారి, బాబురావు, సమ్మద్, వంశీ, లడ్డు, రఫిక్ పాల్గొన్నారు. మహిళా సోదరీమణులు సంధ్య, జానకి, స్వప్న, రాధా, లక్ష్మి, మంజుల, రేణుక, భాగ్య, సబిత పాల్గొన్నారు.

# జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోండి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, మార్చి27(మీడియా టుడే)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 1Ï ష్ట్ర మే 2026 నాడు రంగారెడ్డి జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది అనీ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో జిల్లాలోని ప్రముఖ పరిశ్రమలు. ఐటి కంపెనీలు మరియు ఇతర సేవా రంగ సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారు. కావున అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులందరూఈఅవకాశాన్ని సద్వినియోగం చేసికొని https://satg.telangana.gov.in/prajapalana weblink లో తమ వివరాలు నమోదు చేసుకోవలసిందిగా కొరనైనది.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక గులాబీ జెండా: బండారి లక్ష్మారెడ్డి, పన్నాల దేవేందర్ రెడ్డి

**- ఘనంగా మల్లాపూర్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**ఉప్పల్, ఏప్రిల్ 27 (మీడియా టుడే ప్రతినిధి):**




బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఉప్పల్ నియోజక వర్గంలోని మల్లాపూర్ డివిజన్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అలుపెరగని పోరాటంతో సాధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి గులాబీ జెండా ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి పథంలో తెలంగాణను ముందుకు నడిపిన గౌరవ చిహ్నమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీగుళ్ల శ్రీనివాస్ గౌడ్, కుంటి కృష్ణ, వాసుదేవ్ గౌడ్, ప్రవీణ్, శ్రీనివాస్ నెల్లుట్ల, మల్లేష్, ఉస్మాన్, దయాకర్ రెడ్డి, గణేష్, రాజేష్, రఘువరన్, కృష్ణ గౌడ్, శ్రవణ్ (బీఆర్ఎస్వీ), రిజ్వాన్, రాపోలు శ్రీనివాస్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## రామంతాపూర్‌లో తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం

**- కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ చొరవ**



**ఉప్పల్, ఏప్రిల్ 27 (మీడియా టుడే ప్రతినిధి)**
రామంతాపూర్ గాంధీనగర్ స్ట్రీట్ నెంబర్ 3 మరియు శ్రీరామ కాలనీ స్ట్రీట్ నెంబర్ 15లో మంచినీటిలో మురికినీరు వస్తోందని కాలనీవాసులు తెలియజేయగా, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ వెంటనే స్పందించారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన వాటర్ వర్క్స్ అధికారులను సంఘటన స్థలానికి పిలిపించి స్వయంగా పరిశీలించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, మురికినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు రవీందర్, లైన్ మెన్ రహమత్, గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగం, చోటు బాయ్ ఇంతియాజ్ ఖాన్, కిష్ట, అరవింద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవ వేడుకలు




**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 27:**
రాయికల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం నాయకులు ఘనంగా నిర్వహించారు. రాయికల్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, మండలంలోని సింగరావుపేట గ్రామంలో మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, అల్లీపూర్ గ్రామంలో కొండపల్కుల రత్నాకర్ రావు బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, మారంపల్లి రాణి సాయికుమార్, మహేష్ గౌడ్, కొయ్యడి మహిపాల్, లింగం గౌడ్, బత్తిని భూమయ్య, దివాకర్, సోహైల్, శ్రీరాముల సత్యనారాయణ, వినోద్, మహేష్, రాంచంద్రం, కట్ల నర్సయ్య, కోల రవి, సుతారి తిరుపతి, నీలి రమేష్, బొమ్మకశీటి నవీన్, రాంరెడ్డి, సందేల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్బర్ కూతురు వివాహానికి స్నేహితుల అండ

**- రూ.42,361 ఆర్థిక సహాయం**



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 27)**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మట్టివాడ గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన అక్బర్ కుటుంబానికి తమ స్నేహితులు ఆదర్శప్రాయంగా అండగా నిలిచారు. అక్బర్ కూతురు వివాహం సందర్భంగా 2020-21 పదవ తరగతి స్నేహితులు కలిసి మొత్తం రూ. 42,361 ఆర్థిక సహాయాన్ని అందించారు. అక్బర్ మరణంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, తోటి స్నేహితులు ముందుకు వచ్చి వివాహానికి సహకరించడం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంది. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన మల్లేష్, సులేమాన్, ఎండి రహీం, ఎస్.కె చాంద్ పాషా, నునావత్ కృష్ణ, పూజారి నరేష్, మండల మల్లేష్, ఎండి సలీం, భట్టు సురేందర్, నరేందర్, బాలాజీ, శంకర్, షాహిన్, పర్వీన్, శారద, సావిత్రి, మీరంబి, కవిత, భవాని, మున్నీసా తదితరులు పాల్గొన్నారు. స్నేహితుల ఈ సహాయం పట్ల గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

## కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్:**
జిల్లా నూతన కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్‌ను సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణఖేడ్ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టరును ఎమ్మెల్యే కోరారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి, కౌన్సిలర్ రాజు, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన కొరతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన మాజీ ఎంపీ నామ



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన కొరత కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రుల్లో జనరేటర్లకు, అంబులెన్సులకు సకాలంలో ఇంధనం అందక సేవలకు ఇబ్బందులు ఏర్పడటం తో పాటు, ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సేవలకు కూడా ఇంధనం అందుబాటులో లేకపోవడం దురదృష్టకరమన్నారు. రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, హార్వెస్టర్లు, ట్రాక్టర్లు నిలిచిపోవడంతో పంట కోత పనులకు అంతరాయం కలుగుతున్నాయని చెప్పారు. లారీలకు కూడా డీజిల్ లేకపోవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలింపులు నిలిచిపో యాయని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. మార్కెట్ యార్డుల్లో ధాన్యం పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోజువారీ పనులకు వెళ్లే కార్మికులు, ఉద్యోగులు కూడా రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఆటోలు, బస్సులు పరిమితంగా నడవడం వల్ల ప్రజల జీవన విధానం దెబ్బతింటోందన్నారు. చిన్న వ్యాపారులు, సరుకు రవాణాదారులు కూడా ఈ పరిస్థితులతో నష్టపోతున్నారని వివరించారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అత్యవసర సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతులు, కార్మికులు, సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పరిస్థితిని సమీక్షించి త్వరితగతిన పరిష్కారం చూపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలును ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజావాణికి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**ఇబ్రహీంపట్నం, మార్చి27(మీడియా టుడే)**
సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (65) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 21, ఇతర శాఖలు -44 , మొత్తం 65 దరఖాస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ జనాభా గణన-2027 కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యం లో జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన ఆన్ లైన్ పోర్టల్ (ఒవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ) వెబ్ సైట్ ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరిగే గణన లో గుర్తించబడిన ఉద్యోగులు సర్వే నిమిత్తం ఇంటికి వచ్చినపుడు మీ ఐడి వివరాలు తెలియపరచాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సెన్సస్



ఇంచార్జి అధికారి శిరీష పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ( రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్) జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖలజిల్లాఅధికారులు,కలెక్టరేట్‌సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి లోపాలతో లక్షలాది రైతులకు నష్టం

**- గత ప్రభుత్వంపై మండిపాటు - రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి**



**నారాయణఖేడ్:**
ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాల కారణంగా లక్షలాది మంది రైతులు నష్టపోయారని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి మండిపడ్డారు. సోమవారం ఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017లో అప్పటి ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళనను సరైన ప్రణాళిక లేకుండా తొందరపాటుగా నిర్వహించడంతో అనేక అక్రమాలకు అవకాశం కలిగిందని ఆరోపించారు. ఈ ప్రక్రియలో జరిగిన తప్పిదాల వల్ల రైతులు తమ భూముల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆ సమయంలో ప్రభుత్వ బాధ్యతలు నిర్వహించిన నాయకులు సరైన పర్యవేక్షణ చేయలేకపోవడంతో రికార్డుల్లో గందరగోళం ఏర్పడిందని విమర్శించారు. భూముల విషయంలో రైతులు చిన్న భాగం కూడా వదులుకోరని, అలాంటి పరిస్థితుల్లో జరిగిన పొరపాట్లు వారి జీవితాలపై తీవ్ర ప్రభావం చూపాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ధరణిలో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని తెలిపారు. చట్టం అమల్లోకి వచ్చి ఏడాది గడిచినా కొన్నిచోట్ల అధికారుల నిర్లక్ష్యం, మరికొన్ని చోట్ల జాప్యం కొనసాగుతున్నదని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, సునీల్ పాల్గొన్నారు.

## "క్యూఆర్ కోడ్ మోసాలకు అప్రమత్తంగా ఉండండి" -- మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక

**నారాయణఖేడ్:**



ట్రేడ్ లైసెన్సులు, ఇంటి పన్నుల చెల్లింపుల పేరుతో క్యూఆర్ కోడ్‌లు పంపి డబ్బులు వసూలు చేసే మోసగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ సూచించారు. తన పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు క్యూఆర్ కోడ్‌లు పంపిస్తూ డబ్బులు చెల్లించాలని కోరుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. అలాంటి ఫోన్ కాల్స్, మెసేజ్‌లను నమ్మవద్దని స్పష్టం చేశారు. వ్యాపారులు, గృహ యజమానులు ట్రేడ్ లైసెన్సులు, ఇంటి పన్నులు చెల్లించే సమయంలో తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయం లేదా అధికారిక సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎటువంటి అనుమానాస్పద కాల్స్‌కు స్పందించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## హిందూ బంధువుల బైక్ ర్యాలీ

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 27:**



రాయికల్ పట్టణంలో జరుగనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమం సందర్భంగా సోమవారం సాయంత్రం బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాజీ విగ్రహం నుండి ప్రారంభమై బైపాస్ రోడ్డు మీదుగా భరతమాత విగ్రహం వరకు సాగి, అక్కడి నుంచి బస్టాండ్ మీదుగా శివాజీ విగ్రహం వద్ద ముగిసింది. ర్యాలీలో పాల్గొన్న యువకులు, హిందూ సంఘాల ప్రతినిధులు "జై శ్రీరామ్", "భారత్ మాతాకీ జై" నినాదాలతో పట్టణమంతా మార్మోగింది. మంగళవారం జరగనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, ధార్మిక చైతన్యం పెంపొందించేందుకు ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రామంతాపూర్‌లో "సే నో టు డ్రగ్స్" అవగాహన కార్యక్రమం నిర్వహణ


**- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రతపై దృష్టి**



**ఉప్పల్, ఏప్రిల్ 27 (మీడియా టుడే ప్రతినిధి)**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పిల్లల భద్రత ు రక్షణ కార్యక్రమం కింద రామంతాపూర్‌లోని డాన్ బోస్కో నవజీవన్ కేంద్రంలో "సే నో టు డ్రగ్స్" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఉప్పల్ తహసీల్దార్ పూల్ సింగ్ చౌహాన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం అశ్విని గౌడ్, చైల్డ్ ు ఉమెన్ వెల్ఫేర్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తును కాపాడటానికి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, "సే నో టు డ్రగ్స్ -- సేవ్ చిల్డ్రన్, సెక్యూర్ ఫ్యూచర్" అనే సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు. అలాగే స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లల భద్రత, రక్షణ మరియు డ్రగ్స్ వినియోగం నివారణపై అవగాహన పొందారు.

# పార్టీలకు అతీతంగా ఆర్థిక సాయం

**సర్పంచ్ బాణావత్ వేణు కుటుంబానికి రూ.1.86 లక్షల ఆర్థిక సహాయం అందజేత**



**అనంతగిరి ఏప్రిల్ 27 మీడియా టుడే-:**

అనంతగిరి మండలం కొత్త గోల్ తండా గ్రామంలో పార్టీలకు అతీతంగా మానవత్వాన్ని చాటుతూ క్రీస్తు శేషులు సర్పంచ్ బాణావత్ వేణు కుటుంబానికి రూ.1 లక్ష 86 వేల ఆర్థిక సహాయం సోమవారం వేణు కుటుంబానికి అందజేశారు.కొన్ని రోజుల క్రితం మరణించిన సర్పంచ్ బాణావత్ వేణు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు మనోధైర్యం కల్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నూతన సర్పంచుల ఫోరం, మాజీ సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు నగదు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ, ప్రజాసేవలో ముందుండి గ్రామాభివృద్ధికి కృషి చేసిన బాణావత్ వేణు సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పి, భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.పార్టీలకు అతీతంగా అందరూ ఒక్కటై కుటుంబానికి తోడుగా నిలవడం అభినందనీయమని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచురణార్థం డిజిటల్ జనగణనకు ఖమ్మం జిల్లా సిద్ధం

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**స్వీయ నమోదు ద్వారా ఖచ్చితమైన సమాచారం, ప్రజలు చురుకుగా పాల్గొనాలి.**

**-సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు - ప్రభుత్వం-ప్రజల మధ్య వారధిగా మీడియా పాత్ర కీలకం**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

జిల్లాలో జన గణనను డిజిటల్ విధానంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టరెట్ లో జనగణన పై కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ 2017 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన తాను భూపాలపల్లి, జగిత్యాల, ములుగు జిల్లాల్లో పనిచేసి ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. జిల్లాలో ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన వారికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ముఖ్యంగా స్వీయ నమోదు (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) ద్వారా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని ప్రజలను కోరారు.జన గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ హౌస్ లిస్టింగ్ లో స్వీయ గణన ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2651 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించామని, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, 800 జనాభా ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియ కోసం 2669 మంది ఎన్యుమరేటర్లు, 485 మంది సూపర్వైజర్లను (రిజర్వ్‌తో సహా) నియమించామని తెలిపారు. స్వీయ నమోదు కోసం ంవ.ఎవఅంబం.ర్రశీజ.అఅ పోర్టల్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, ఒకసారి నమోదు చేసిన తరువాత సవరణకు అవకాశం ఉండదని సూచించారు. నమోదు చేసిన మొబైల్ నంబర్‌కు 11 అంకెల సంఖ్య వస్తుందని, ఆ సంఖ్యను ఎన్యుమరేటర్‌కు అందజేయాలని తెలిపారు.ఏవైనా తప్పులు ఉంటే ఎన్యుమరేటర్ ద్వారా మాత్రమే సవరించుకోవచ్చని స్పష్టం చేశారు. డిజిటల్ విధానంలో జరుగుతున్న ఈ జనగణనలో డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని, స్వీయ నమోదు ద్వారా వేగవంతంగా, ఖచ్చితమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని చెప్పారు.జన గణన 2027 కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, స్వీయ నమోదు చివరి తేదీ మే 10 అని తెలిపారు.



సాధారణంగా నివసించే ప్రదేశంలోనే ప్రజలు నమోదు కావాలని సూచించారు.ఈ ంజు ఉదయం ఉప ముఖ్యమంత్రి స్వీయ నమోదు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం, ప్రజల మధ్య మీడియా వారధిగా కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.వేసవి చర్యల ప్రణాళిక అమలు గురించి మాట్లాడుతూ, జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల కోసం ప్రధాన ప్రాంతాల్లో తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, వేడి ప్రభావం తగ్గించేందుకు అవసరమైన సూచనలు ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు.ఆరోగ్యం, విద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఫీల్డ్ స్థాయి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు.జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఈ రోజు 110 లోడ్లు జిల్లాకు చేరాయని తెలిపారు. సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, లాజిస్టిక్ సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి



**చిలుకూరు :-ఏప్రిల్ 27(మీడియా టుడే )**

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు...ప్రపంచ కార్మికుల పండుగ రోజు అయిన మే 1న మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం చిలుకూరు మండల కేంద్రంలో మండల పార్టీ కార్యాలయం డి ఎన్ భవనంలో కస్తూరి సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1881లో అమెరికా నడిబొడ్డున చికాకో నగరంలో లక్షలాది మంది కార్మికులు ప్రాణాలర్పించి రక్తం చిందించి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను హరించి వేస్తూ 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా విభజించి 12 గంటలు పనిని పొడిగిస్తూ కార్మికుల శ్రమను దోపిడీనీ తెరలేపారని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న మతతత్వ బిజెపి పార్టీని గద్దె దిగేవరకు పోరాడాలని అన్నారు. రాజకీయ పార్టీల పేరుతో సంఘాలను విడదీస్తూ వారి పబ్బం గడుపుతున్నారని కార్మికులంతా వారి కుట్రలను పసిగట్టి అన్ని సంఘాలు, సంఘటితమై తమ హక్కులు సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చిలుకూరు మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్కె సాయిబెల్లి, కే వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేమిడాల రాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, శీలవేరి ఆంజనేయులు తాలూరి వెంకటయ్య, దొడ్డ నాగేశ్వరావు, కస్తూరి సత్యం, అలివేలు, పెద్ద మల్లయ్య, కోదరీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధిలో మరో అడుగు

**ప్రజల సమస్యలపై వెంటనే స్పందించే నాయకత్వం**

**- ఆకారపు అరుణ్ పటేల్**

**ఉప్పల్, ఏప్రిల్ 27 (మీడియా టుడే ప్రతినిధి)**

వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో త్రాగునీటి సమస్య తీవ్రతరంగా మారిన నేపథ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆకారపు అరుణ్ పటేల్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి అధికారులను రంగంలోకి దించారు. ప్రజల కష్టాలను నిర్లక్ష్యం చేయబోమని స్పష్టం చేస్తూ సమస్య పరిష్కారానికి కట్టుబడి పనిచేశారు.మూడు రోజులుగా నీటి సరఫరా లేకపోవడం, మురికినీరు రావడం వంటి సమస్యలపై కఠినంగా స్పందించిన ఆయన, శాశ్వత పరిష్కారం కోసం కొత్త పైప్‌లైన్ ఏర్పాటుకు అంచనా



వేయించి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు .మధురానగర్ ప్రాంతంలో దెబ్బతిన్న పైపులైన్ వాల్వ్‌ను తక్షణమే మార్పించి నీటి సరఫరాను పునరుద్ధరించడంతో పాటు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా శుభ్రం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారంలో రాజీ లేకుండా ముందుండే నాయకత్వమే తమ లక్ష్యమని, వెంకట్ రెడ్డి నగర్ అభివృద్ధికి మరింత కట్టుబడి పనిచేస్తామని ఆకారపు అరుణ్ పటేల్ తెలిపారు.

# మడుపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల సమావేశం

**పంట మార్పిడి పద్ధతిని మార్చి అధిక ఆదాయాన్ని పొందాలి**

**సేంద్రియ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారం పొందవచ్చు**

**వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారిని నాగ స్వాతి**




**మీడియా టుడే మధిర:**

సేంద్రియ పద్ధతులను అనుసరించి ప్రకృతి వ్యవసాయం వైపు ముగ్గు చూపాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ అధికారులు నాగ స్వాతి తెలిపారు. పురపాలక పరిధిలోని మడుపల్లి రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే అంశంపై సోమవారం రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ అంశంపై నాగ స్వాతి మాట్లాడుతూ యూరియా వాడకం తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని,పంట మార్పిడి పద్ధతిని పాటించి అధిక ఆదాయాన్నిపొందాలని మార్కెట్లో గిరాకీ ఉన్న రకాలను పండించాలని సూచించారు. సేంద్రియ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారం పొందువచ్చని రైతులకు వివరించారు. అనంతరం వ్యవసాయ అధికారి కే సాయి దీక్షిత్ మాట్లాడుతూ సాగునీటిని ఆదాయం చేయటం వలన ఎక్కువ దిగుబడులు అర్ధించే విధంగా రైతులు వ్యవసాయం మెలుకువలు తెలుసుకోవాలన్నారు. ఈ మేరకు ప్రకృతి వ్యవసాయం వ్యాసం వైపు మొగ్గ చూపాలని సూచించారు. కార్యక్రమంలో మడుపల్లి కౌన్సిలర్ లక్ష్మీ తులసి, వ్యవసాయ విస్తరణ అధికారి అమృత, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## హిందు సమ్మేళనాన్ని విజయవంతం చెయ్యండి



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 27:**

రాయికల్ పట్టణంలోని శిశు మందిర్ పాఠశాల ప్రాంగణంలో ఈనెల 28 సాయంత్రం 5-30 నుండి జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహుకులు కోరారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ శ్రీ రాధ మనోహర్ దాస్, అభయ హిందు సేన ఫౌండర్, ప్రముఖ వక్త జిన్నా సత్యనారాయణ, తెలంగాణ ప్రాంత వికాస్ ప్రముఖ్ మచ్చ జోత్స్నాలు హాజరుకానున్నట్లు తెలిపారు. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, భజన సంకీర్తనలతో పాటు గోపూజ కార్యక్రమం కూడ ఉంటుందని.. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఎనగందుల రమేష్, దాసరి గంగాధర్, కాయితి గంగాధర్, వీరబత్తిని శంకర్, కిష్టయ్య, కొమురయ్య, శైలంధర్, లక్ష్మణ్, చింతకుంట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గో సంరక్షణ చట్టం తేవాలని వినతి

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 27:**



రాయికల్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం గో సమ్మాన్ అభియాన్ ఆధ్వర్యంలో గో సంరక్షణ చట్టం తేవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగా...గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలిచిన 'దేశీయ గోవుల జాతి' సంప్రదాయాల నిరంతర ప్రవాహం, మన గొప్ప సాంస్కృతిక వారసత్వ పోషణ ఎల్లప్పుడూ గోవుల సామీప్యంలోనే వర్ధిల్లింది. తెలంగాణ గొప్ప జానపద సంస్కృతి, దాని చారిత్రక పండుగలు, వ్యవసాయ ఆధారిత జీవనవిధానం గోమాత లేకుండా అసాధ్యం. అలాంటి గోమాతలను అన్యాయంగా కళేబరాలకు తరలిస్తూ గో పశుసంపదన తరుదలకు అనేక రకాలుగా కొందరు పనిచేస్తున్నారని....కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే గో రక్షణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తురగ రాజారెడ్డి, ఎనగందుల రమేష్, సామల సతీష్, కాయితి గంగాధర్, వీరబత్తిని శంకర్, శైలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## జల్లి మోహన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**- నినాదాలతో మారుమోగిన కార్యక్రమం**

**- ఘనంగా చిలుకానగర్ ఎక్స్ రోడ్‌లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**ఉప్పల్, ఏప్రిల్ 27 (మీడియా టుడే ప్రతినిధి**

చిలుకానగర్ ఎక్స్ రోడ్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు జల్లి మోహన్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించడంతో పాటు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. పార్టీ స్థాపన లక్ష్యాలను గుర్తుచేసుకుంటూ నాయకులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, వీబీ నరసింహ, మాస శేఖర్, కైలాస్పతి శ్రీనివాస్, యడ్ల పర్మేష్, అశోక్ చారి, ప్రతాప్ రెడ్డి, యాదగిరి, పోచయ్య, బాణాల నారాయణ రెడ్డి, షఫీ, సకినాల ప్రసాద్, రమేష్, నర్సింగ్ నేత, బాలేందర్, జిల్లా ప్రవీణ్, సుభద్ర, సత్యవతి, శారద తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103